జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 15 సంచిక 205 విశాఖపట్నం | సోమవారం 11 ఏప్రిల్ 2022 | 8 పేజీలు | వెల : 5.00



# పవర్ హాలీడే ప్రకంపనలు

విజయవాడ, ఏప్రిల్ 9, :గురువారం అర్ధరాత్రి నుంచీ ఏపీలోని పరిశ్రమలకు పవర్ హాలిడే ప్రకటించింది వైసీపీ సర్కార్. వారాంతపు సెలవులతో పాటు వారంలో మరో రోజు పవర్ హాలిడే ప్రకటించాలని జగన్ రెడ్డి సర్కార్ అర్ధరాత్రి ఆదేశాలిచ్చింది. నిరంతరాయంగా పనిచేసే పరిశ్రమలైతే.. అవి వాడుకునే విద్యుత్ లో 50 శాతం మాత్రమే వినియోగించుకోవాలనే నిబంధన పెట్టింది.ఏపీ ఖజానాలోని నిధులన్నీ విచక్షణా లేకుండా.. ఇష్టం వచ్చినట్లు వాడేసి, ఆనక అప్పుల మీద అప్పులు చేసి, అవి కూడా రాష్ట్ర ఆదాయానికి మించి చేసేసి, ఆపైన బాండ్లను అయినకాడికి కుదవపెట్టేసి, ప్రభుత్వ విభాగాల ఖాతాల్లోని డబ్బులన్నీ తీసేసి, అతి చిన్న గ్రామపంచాయతీల్లోని నిధులూ లాగేసి, సర్పంచ్ ల చేతుల్లో చిప్పలు పెట్టి అడుక్కునేలా చేసిన వైసీపీ సర్కార్ గొప్పల చిట్టా గురించి చెప్పుకునేందుకు ఇంతకన్నా సంగతులేమి ఉంటాయి? అని ఏపీ ప్రజలు ఆందోళన, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇవన్నీ చాలవన్నట్లు.. ఇప్పుడు తాజాగా పరిశ్రమలపైనా వైసీపీ సర్కార్ క్షుద్ర దృష్టి పడింది. ఇప్పటికే విద్యుత్ కోతల కారణంగా ఉత్పత్తి తగ్గిపోయి విలవిల్లాడుతున్న పరిశ్రమలపై పవర్ హాలిడే బండను కూడా జగన్ సర్కార్ వేయడంపై సర్వత్రా ఆందోళన, ఆగ్రహం వ్యక్తం అవుతున్నాయి. అసలే ఉత్తత్తులు తగ్గిపోయి, ఆర్థికంగా నష్టపోయి, కార్మికులు, సిబ్బందికి నెలవారీ జీతాలు (మిగతా 2లో..)

## కొత్త, పాత కలయికతో...

# 25 మందితో మంత్రి వర్గం కూర్పు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ కొత్త కేబినెట్ ఖరారైంది. 25 మందితో కొత్త మంత్రివర్గ జాబితా విడుదలైంది. కేబినెట్ కూర్పులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సామాజిక సమతుల్యతను పాటించారు. దీంతో పాటు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారీటి వర్గాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు. ఏపీ ప్రభుత్వం త్వరలో ఏపీ స్టేట్ డెవలప్‌మెంట్ బోర్డును ఏర్పాటు చేయనుంది. ఈ బోర్డుకు ఛైర్మన్‌గా కొడాలి నానికి అవకాశం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. కేబినెట్ హెూదాలో ఆయనకు రాష్ట్ర అభివృద్ధి బోర్డు ఛైర్మన్‌గా బాధ్యతలు అప్పగించనున్నారు.



కేబినెట్ పైనల్ లిస్టు..
గుడివాడ అమర్నాథ్, దాడిశెట్టి రాజా, బొత్స సత్యనారాయణ, రాజన్నదొర,ధర్మాన ప్రసాదరావు, సీదిరి అప్పలరాజు,జోగి రమేష్, అంబటి రాంబాబు. కొట్టు సత్యనారాయణ, తానేటి వనిత, కారుమూరి నాగేశ్వరరావు, మేరుగ నాగార్జున, బూడి ముత్యాలనాయుడు,విడదల రజిని, కాకాణి గోవర్ధన్‌రెడ్డి అంజాద్ భాష, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, పినిపె విశ్వరూప్, గుమ్మనూరు జయరాం, ఆర్కే రోజా, ఉషశ్రీ చరణ్, ఆదిమూలపు సురేష్, చెల్లుబోయిన వేణుగోపాల్, నారాయణస్వామి. చీఫ్ విప్‌గా ప్రసాదరాజు,డిప్యూటీ స్పీకర్‌గా కోలగట్ల వీరభద్రస్వామి, ప్లానింగ్ బోర్డు వైస్ ఛైర్మన్‌గా మల్లాది విష్ణు.

## ప్రారంభమైన ఒంటిమిట్ట శ్రీ కోదండ రాముని బ్రహ్మోత్సవాలు

ఒంటిమిట్ట(సిద్దవటం): ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత ఏపీ ప్రభుత్వం అధికారిక లాంఛనాలతో ప్రతియేటా శ్రీరామనవమి వేడుకలు నిర్వహిస్తోంది. ఈ ఉత్సవాలకు ముఖ్యమంత్రి హాజరవడం ఆనవాయితీగా వస్తోంది. కోవిడ్ కారణంగా రెండేళ్ళు నిరాడంబరంగా సాగిన ఉత్సవాలు మళ్ళీ అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 10నుంచి 18తేది వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. 1550వ సంవత్సరం నుంచే ఇక్కడ ఉత్సవాలు జరుగుతున్నట్లు చెబుతారు. శీతారాముల జన్మ వృత్తాంతాలు, రామాయణ విశేషాలలో ముఖ్యంగా అరణ్యవాసం గురించి చెప్పే ఎన్నో శిలా శాసనాలు ఇక్కడ కనిపిస్తాయి. ఈ ఆలయంలో శ్రీరాముడు లక్ష్మణుడు సీతా దేవిని ఒకే శిలపై చెక్కారు.





ఆదివారం ఉదయం 8నుంచి 9 గంటలకు ధ్వజారోహణం, సాయంత్రం శేషవాహనం, 11న వేణుగాన అలంకారం, హంసవాహనం, 12న వటపత్రశాయి అలంకారం, సింహవాహనం, 13న నవనీత కృష్ణ అలంకారం, హనుమత్సేవ, 14న మోహినీ అలంకారం, గరుడసేవ, 15న శివధనుర్భాలంకారం, రాత్రి 8 గంటలకు శ్రీ సీతా రాముల కల్యాణం, గజవాహనం, 16న రథోత్సవం, 17న కాళీయమర్ధన అలంకారం, అశ్వవాహనం, 18న చక్రస్నానం, రాత్రి 7 గంటలకు ధ్వజావ రోహణం, 19న సాయంత్రం 6 గంటలకు పుష్పయాగం జరగనున్నాయి.

**కల్యాణోత్సవానికి పటిష్ట బందోబస్తు : ఎస్పీ**

కడప అర్బన్: ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాంగా ఈనెల 15న నిర్వహించనున్న సీతారాముల కల్యాణానికి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పోలీసు అధికారులను ఆదేశించారు. గురువారం కడపలోని (మిగతా 2లో..)



## రాజీనామాకు సిద్ధపడ్డ మాజీ హెూంమంత్రి మేకతోటి సుచరిత!

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ వైసీపీలో ఆగ్రహ జ్వాలలు రేపుతోంది. మొన్నటిదాకా హెూం మంత్రిగా ఉన్న గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే మేకతోటి సుచరిత సీఎం జగన్ సూచనలతో రాజీనామా చేశారు. అయితే తన ఎస్సీ సామాజిక వర్గంలోని(మిగతా 2లో..)

## మూడోసారి సీపీఎం ప్రధాన కార్యదర్శిగా సీతారాం ఏచూరి



కేరళ : సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శిగా వరుసగా మూడోసారి ఎన్నికయ్యారు సీతారాం ఏచూరి. కేరళలోని కన్నూర్‌లో నిర్వహిస్తున్న సీపీఎం 23వ కాంగ్రెస్ సదస్సులో ఆదివారం పార్టీ పొలిట్‌బ్యూరోను ఎన్నుకున్నారు. మొత్తం 17 మంది సభ్యులతో పొలిట్‌బ్యూరోను పార్టీ ఎన్నుకుంది. ఈ ఎన్నికలో పశ్చిమ బెంగాల్ సీనియర్ నేత రామ్ చంద్ర డోమ్‌ను పొలిట్‌బ్యూరోలోకి తీసుకున్నారు. దళిత నేతకు ఈ పదవి దక్కడం పార్టీలో ఇదే తొలిసారి. పార్టీ పదవుల కోసం గరిష్ట వయసు 75గా నిర్ణయించడంతో కొందరు సీనియర్లు పోటీ చేయలేదు. మరోవైపు సెంట్రల్ కమిటీలో గతంలో 95 మంది ఉండగా, తాజాగా 85 మందితోనే కమిటీని నిర్ణయించారు. తాజా కమిటీలో మొత్తం 17 మంది కొత్తవాళ్లుండగా, 15 మంది మహిళలకు చోటు కల్పించారు.



## ఏపీని లంకలా కానివ్వం: నారా లోకేష్

అమరావతి: ప్రజలందరికీ తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం లోకేష్ మీడియాతో మాట్లాడుతూ... "ఏపీని లంకలా కానివ్వకుండా అయోధ్యలా చూసుకుందాం.. రామరాజ్యాన్ని తిరిగి తెచ్చుకుందాం. పాలకుడికి అహంకారం ఉంటే రాజ్యం ఎలా దహించుకు పోతుందో చెప్పడానికి ఆనాటి లంక ఉదాహరణ. అలాగే పాలకులకి ముందుచూపు లేకపోతే ఆ రాజ్యంలో రావణ కాష్టం ఎప్పుడైనా రగులుకోవచ్చని అని చెప్పడానికి నేటి లంక ఉదాహరణ" అని లోకేష్ వ్యాఖ్యానించారు.

# కాకినాడ నుంచి శ్రీలంకకు బియ్యం.. 40వేల టన్నుల ఎగుమతి లక్ష్యం..

కాకినాడ, : కాకినాడ నుంచి 11వేల మెట్రిక్ టన్నుల బియ్యంతో చన్‌గ్లోరీ-1 అనే కార్గో నౌక శ్రీలంకకు బయలుదేరి వెళ్ళింది. ప్రస్తుతం శ్రీలంక తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయింది. అక్కడ ప్రజ లకు తినేందుకు ఆహారం లభించడం లేదు. అంత ర్యుద్ధం మొదలయ్యే దుస్థితి ఆ దేశంలో నెలకొన్నది. ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాలు ఆపన్న హస్తమందిస్తు న్నాయి. అలాగే భారత్ కూడా ఆహారం, చమురు, ఇతర సహా యాలు ప్రకటించింది. ఇందులో భాగంగా కాకినాడ యాంకరేజ్ పోర్టు నుంచి 11వేల టన్నుల బియ్యంతో ఒక నౌక





బయలుదేరింది. అలాగే విశాఖ, గంగవరం, చెన్నై పోర్టుల నుంచి కూడా బియ్యంలోడుతో నౌకలు బయలుదేరాయి. మొత్తం 40 వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని కాకినాడ యాంకరేజ్ పోర్టు నుంచి పంపాలని కేంద్రం నిర్దేశించింది. తొలివిడతగా 11వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని కాకినాడకు చెందిన పట్టాభి ఆగ్రో ఫుడ్ సంస్థ ద్వారా శ్రీలంకకు ఎగుమతి చేసింది. వాస్తవానికి పట్టాభి ఆగ్రో ఫుడ్ శ్రీలంకతో బియ్యం వ్యాపారం చేస్తుంది. గతంలోనే ఈ సంస్థ శ్రీలంకతో ఓ ఒప్పందాన్ని కూడా కుదుర్చుకుంది. అయితే మారిన పరిస్థితుల్లో శ్రీలంక చెల్లింపులు జరపలేదన్న సందేహంతో ఈ సంస్థ ఎగుమతుల్ని ఆపేసింది. కేంద్రం ప్రకటించిన సాయానికి అనుగుణంగా పట్టాభి సంస్థ పంపే బియ్యానికి బిల్లుల చెల్లింపు బాధ్యతను తామే తీసుకుంటామని కేంద్రం స్పష్టం చేసింది. దీంతో తొలి నౌక ఇక్కడి నుంచి బయలుదేరింది. ఈ నౌక సోమవారానికి శ్రీలంక చేరుకుంటుంది. ఈ నెల 15వ తేదీన శ్రీలంకలో కొత్త సంవత్సర వేడుకలు జరుగుతాయి. అప్పటికి 40 వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఎగుమతి చేయాలని కేంద్రం లక్ష్యంగా నిర్దేశించుకుంది.



# ఆర్ అండ్ బీ అధికారుల అత్యుత్సాహం...

కడప, ఏప్రిల్ 10, :మాజీ మంత్రి, లోక్‌సభ మాజీ సభ్యుడు వైయస్ వివేకానందరెడ్డి హత్య కేసులో దర్యాప్తు చేస్తున్న సీబీఐకు... వైయస్ జగన్ ప్రభుత్వం ఊహించని షాక్ ఇచ్చింది. దీంతో సీబీఐ అధికారులు.. తన శాఖలోని ఉన్నతాధికారులను ఆశ్రయించినట్లు తెలుస్తోంది. ఆ క్రమంలో వారు.. ఢిల్లీకి వెళ్లినట్లు సమాచారం. వైయస్ వివేకా హత్య కేసును సీబీఐ దర్యాప్తు చేస్తున్న సంగతి తెలిసిందే. దర్యాప్తు కూడా చేపట్టి దాదాపు రెండేళ్లు కావోస్తోంది. అయితే ఈ హత్య కేసు దర్యాప్తు కోసం.. కడప వచ్చిన సీబీఐ అధికారులంతా.. స్థానిక ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో ఉంటున్నారు. అయితే ఈ గెస్ట్ హౌస్‌ను వెంటనే ఖాళీ చేయాలంటూ వారిని జగన్ ప్రభుత్వం ఆదేశించినట్లు తెలుస్తోంది. ఏప్రిల్ 10వ తేదీ శ్రీరామనవమి. ఈ నేపథ్యంలో ఒంటిమిట్టలోని శ్రీరాముని ఆలయానికి సీఎం జగన్.. వచ్చి.. సీతారాముల వారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించనున్నారు. దీనిని కారణంగా చూపుతూ.. సీబీఐ అధికారులను వెంటనే .. సదరు గెస్ట్ హౌస్ ఖాళీ చేయాలంటూ ఆదేశాలు రావడం కడప జిల్లాలో హాట్ టాపిక్ అయింది. ఈ హత్య కేసు దర్యాప్తును మరింత ఆలస్యం చేసి.. ఈ కేసులోని దోషులను తప్పించే క్రమంలో ఈ ప్రభుత్వం ఆడుతున్న జగన్నాటకమనే ఓ టాక్ అయితే సోషల్ మీడియా సాక్షిగా తెగ వైరల్ అవుతోంది. మరోవైపు ఈ హత్య కేసు దర్యాప్తు ఏన్నాళ్లు చేస్తారంటూ.. వైయస్ వివేకా అభిమానులు సీబీఐపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. 2019, మార్చి 15న వైయస్ వివేకానందరెడ్డి దారుణ హత్యకు గురయ్యారు. అయితే ఆయనది తొలుత గుండెపోటు అని ఎంపీ విజయసాయిరెడ్డి చెప్పడమే కాదు.. నాటి ప్రతిపక్ష నేత వైయస్ జగన్‌కు చెందిన మీడియాలో కూడా ఇదే వార్తలు.. వరుసగా కొన్ని గంటల పాటు ప్రసారమైంది. మరో వైపు.. ఈ హత్య టీడీపీ అధినేత చంద్రబాబు ప్రభుత్వం చేయించిందంటూ నాడు వైయస్ జగన్.. మీడియా సాక్షిగా ప్రకటించి.. దీనిపై సీబీఐతో దర్యాప్తు చేయించాలని.. నాటి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ తర్వాత ఎన్నికలు రావడం.. ఆ ఎన్నికల్లో వైయస్ జగన్.. పార్టీ ఘన విజయం సాధించడం.. జగన్ ముఖ్యమంత్రి కావడం అంతా చకచకా జరిగిపోయింది. అయితే జగన్ ప్రభుత్వంలో .. తన తండ్రి హత్య కేసులో దోషులు ఎవరో తెలుస్తోందని వైయస్ వివేకా భార్య సౌభాగ్యమ్మ, ఆయన కుమార్తె వైయస్ సునీత వెయ్యి కళ్లతో ఎదురు చూశారు. కానీ ఈ హత్య కేసు దర్యాప్తుపై వైయస్ జగన్ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిపై వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అంతేకాకుండా.. వైయస్ సునీత ఢిల్లీ వెళ్లి... కేంద్రంలోని పెద్దలను సైతం కలిసి.. జరిగిన విషయాన్ని వారికి వివరించడమే కాకుండా.. సౌభాగ్యమ్మ, సునీతలు వేర్వేరుగా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనితో వివేకా హత్య కేసును సీబీఐకు అప్పగిస్తూ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. దీంతో సీబీఐ రంగంలోకి దిగి.. తనదైన శైలిలో దర్యాప్తు చేపట్టడం.. ఆ క్రమంలో వివేకా మాజీ డ్రైవర్ దస్తగిరి అప్రూవర్‌గా మారి.. వివేకా హత్య వెనుక ఉన్న సూత్రధారులు, పాత్రధారులతో పాటు ఈ హత్యకు సుపారీ కింద కోట్లాది రూపాయిలు చేతులు మారినట్లు అతడు సీబీఐ అధికారులకు కళ్లకు కట్టినట్లు వివరించారు. ఆ తర్వాత ఉహించని పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఈ హత్య కేసు దర్యాప్తు చేస్తున్న సీబీఐ అధికారులపైనే కాదు.. వివేక కుమార్తె, అల్లుడుపైన కూడా.. ఎదురు కేసులు పెట్టేందుకు కొంత మంది వ్యక్తులు రంగంలోకి దిగడం.. ఆ క్రమంలో అసలు ఈ కేసులో ఏం జరుగుతుందో.. ఎవరికీ అర్థం కాని పరిస్థితి నెలకొంది. దీంతో సీబీఐ ఉన్నతాధికారులు.. తమ శాఖ ఉన్నతాధికారులతో.. ఈ కేసు దర్యప్తులో భాగంగా వరుసగా చోటు చేసుకోంటున్న పరిణామాలను వివరించడం.. ఆ తర్వాత వారికి ఈ కేసు విచారణలో కీలక ఆదేశాలు జారీ కావడం.. ఆ క్రమంలో మళ్లీ వారు రంగంలోకి దిగి.. తమ పని తాము చేసుకుంటూ ముందుకు వెళ్తున్నారు. అందులోభాగంగా వివేకా హత్య కేసులో ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి, ఆయన తండ్రి వైయస్ భాస్కరరెడ్డిలకు కూడా నోటిసులు ఇచ్చేందుకు సీబీఐ అధికారులు వెళ్లగా.. వాటిని తీసుకునేందుకు వారు నిరాకరించినట్లు తెలుస్తోంది. ఈ కేసు మరికొద్ది రోజుల్లో తుది దశకు చేరుకోనుందని ఓ చర్చ అయితే తెలుగు ప్రజల్లో బలంగా ఉంది. కానీ తాజాగా సీఎం వైయస్ జగన్.. ఢిల్లీ వెళ్లి ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్‌షాని కలిసి వచ్చి.. రావడంతోనే.. కడపలో దర్యాప్తు చేస్తున్న సీబీఐ అధికారులు ఆర్ అండ్ బీ గెస్ట్ హోస్ ఖాళీ చేయాలంటూ ఆదేశాలు ఇవ్వడం ఏమిటనే ఓ చర్చ అయితే .. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. పోలిటికల్ సర్కిల్‌లో కూడా పలు సందేహాలకు తావిస్తోంది

## పవర్ హాలిడే ప్రకంపనలు

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చే దారి కనిపించక యజమానులు అల్లాడిపోతున్నారు. తాము నెలంతా కష్టపడి చేసిన పనికి సమయానికి జీతాలు రాక ఇక్కట్లు పడుతున్న కార్మికులు, సిబ్బంది నకనకలాడిపోతున్నారు. ఇప్పటికే అటు పరిశ్రమలు, ఇటు కార్మికులు, సిబ్బంది ఆర్థికంగా కష్టాలు ఎదుర్కొంటుంటే.. మూలిగే నక్క మీద తాటిపండు పడిన చందంగా ఇప్పుడే పవర్ హాలిడే అమలు చేయాలంటూ జగన్ రెడ్డి సర్కార్ పిడుగు లాంటి ఆదేశాలివ్వడమేంటనే ఆగ్రహం రాష్ట్ర వ్యాప్తంగా వెల్లడవుతోంది.వైసీపీ సర్కార్ చేసిన తాజా ఆదేశాల కారణంగా ఏపీలో పారిశ్రామిక ఉత్తపత్తిపై తీవ్రమైన దెబ్బ పడుతుందని పలువురి నుంచి ఆందోళన వ్యక్తం అవుతోంది. 2014కు ముందు అంటే ఎనిమిదేళ్ల నాటి పరిస్థితులు మళ్లీ ఏపీలో పునరావృతం అవుతున్నాయనే ఆవేదన జనంలో కలుగుతోంది. పరిశ్రమలకు పవర్ హాలిడే అంటే కార్మికుల ఉపాధి అవకాశాలను పెద్ద ఎత్తున దెబ్బతీసేందుకు వైసీపీ సర్కార్ తెగబడిందనే విమర్శలు వస్తున్నాయి. ఏపీకి అసలే పెట్టుబడులు రావడం లేదు. కొత్త పరిశ్రమల ఊసే లేదు. ఉన్న పరిశ్రమలు కూడా ప్రస్తుతం వాడుకుంటున్న విద్యుత్ లో 50 శాతం మాత్రమే వినియోగించుకోవాలని చెప్పడం పట్ల సర్వత్రా ఆందోళన వ్యక్తం అవుతోంది. ఏపీ సర్కార్ నిర్ణయంతో కార్మికులు రోడ్డున పడే దుస్థితి వస్తుందనే కనీస పరిజ్ఞానం కూడా లేదా? అంటున్నారు.కరోనా మహమ్మారి కారణంగా ఇప్పటికే రెండేళ్లు ఏపీలోని పారిశ్రామిక రంగం ఇబ్బందుల్లో కూరుకుపోయింది. కార్మికులు కూడా ఉపాధి కోల్పోయారు. ఇప్పుడిప్పుడే కొద్ది కొద్దిగా పరిస్థితులు చక్కబడుతున్నాయనుకుంటుంటే.. జగన్ సర్కార్ పవర్ హాలిడే పేరుతో పిడుగు వేయడం ఏంటనే విమర్శలు వస్తున్నాయి.ఒక పక్కన రాష్ట్ర ఖజానా ఖాళీ అయింది. మరో పక్కన విద్యుత్ సరఫరా చేసే సంస్థలకు బకాయిలు చెల్లించకుండా.. సర్కార్ వాటి చేత వాతలు పెట్టించుకుంటోంది. మరో పక్కన బహిరంగ మార్కెట్లో అధిక ధరకు విద్యుత్ కొనుగోలు చేస్తోంది. దీంతో సర్కార్ ఖజానాకు మరింత బొక్క పడుతోంది. నెత్తి మీదకు ఆర్థిక భారాన్ని మరింత పెంచుకున్న వైసీపీ సర్కార్ ఇక చేతులెత్తేసి.. పవర్ హాలిడే ప్రకటించడాన్ని అనేక మంది తూర్పారపడుతున్నారు. పవర్ హాలిడే ప్రకటించిన జగన్ సర్కార్ కే సమయం చిక్కితే హాలిడే ప్రకటించాలని ఏపీ జనం నిర్ణయించుకున్నారనే అభిప్రాయాలు సర్వత్రా వస్తున్నాయి. టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చెప్పినట్లు హాలిడే సీఎం జాలీరెడ్డి మూడేళ్ల పాలన మూడు ముక్కల్లో.. క్రాప్ హాలిడే.. పవర్ హాలిడే.. జాబ్ హాలిడేలతో ఏపీలో అభివృద్ధికి శాశ్వత హాలిడే అన్న మాటలు సందర్భోచితంగా ఉన్నాయంటున్నారు.

## కమనీయం.. శ్రీ సీతారాముల కళ్యాణం



నరసాపురం, ఏప్రిల్ 10 (ప్రజాపాలన ప్రతినిధి) : శ్రీరామనవమి పండుగ సందర్భాన్ని పురస్కరించుకుని ఆదివారం పట్టణంలోని పలు ప్రధాన ఆలయాలలో సీతారాముల కళ్యాణ మహోత్సవాలను అత్యంత వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన దేవాలయాలైన కుమ్మరి వీధి, వైఎన్ కళాశాల వీధి, శిద్ధానివారివీధి, శనివారపుపేట, అధికారివారి వీధి, మాధవయ్యపాలెం, అంకానివారి వీధి, కోటవద్ద పాలెం, టైలర్ పేట తదితర రామాలయాలలో శ్రీ సీతారాముల కళ్యాణాన్ని ఆయా ఆలయ కమిటీల ఆధ్వర్యంలో వేదపండితుల పర్యవేక్షణలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవమునకు భక్తులు భారీ సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో స్వామి వార్లను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. స్థానిక శిద్ధానివారి వీధిలో కొలువై ఉన్న శ్రీ తారకరామాలయంలో శిద్ధాని మధుసూదనరావు, నాగమణి దంపతుల నేతృత్వంలో వేద పండితులు సతీష్ ఆధ్వర్యంలో శ్రీసీతారాముల కళ్యాణాన్ని అత్యంత వేడుకగా నిర్వహించారు. ఈ వేడుకకు భక్తులు భారీ సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ప్రారంభమైన ఒంటిమిట్ట శ్రీ కోదండ రాముని బ్రహ్మోత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ అధికారిక వేడుక కావడం, రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి విచ్చేయనుండటంతో కట్టుదిట్టమైన భద్రతాఏర్పాట్లు చేపట్టాలన్నారు. కల్యాణానికి అధికసంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యంలో ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలుగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. చెక్‌పోస్ట్‌లు ఏర్పాటు చేయాలన్నారు. ఆలయపరిసరాలు, కల్యాణ వేదిక వద్ద సీసీ టీవీలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ముఖ్యమైన ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేయాలన్నారు. సమావేశంలో ఏఆర్ డిఎస్పీ రమణయ్య, కడప డిఎస్పీ బి. వెంకట శివారెడ్డి, ట్రాఫిక్ డిఎస్పీ బాలస్వామిరెడ్డి, ఎస్‌బి సీఐలు వెంకటకుమార్, రెడ్డెప్ప, ఆర్ఐ మహబూబ్‌బాషా, కడప ఒన్‌టౌన్ సీఐ టివి సత్యనారాయణ, అర్బన్ సీఐ ఎస్ఎం ఆలీ తదితరులు పాల్గొన్నారు

## చెలరేగిన ఢిల్లీ.. కేకేఆర్ కు భారీ టార్గెట్



ఐపీఎల్-2022లో భాగంగా ఆదివారం కోల్‌కతా నైట్‌రైడర్స్, ఢిల్లీ క్యాపిటిల్స్ మధ్య ఆసక్తికర మ్యాచ్ జరుగుతుంది. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీ క్యాపిటల్స్ ఇన్నింగ్స్‌ను ఘనంగా ప్రారభించింది. ఓపెనర్లు పృథ్వీ, వార్నర్ చెరో హాఫ్ సెంచరీలతో చెలరేగారు. డేవిడ్ వార్నర్(61),పృథ్వీ షా( 51) పరుగులతో టాప్ స్కోరర్‌లుగా నిలిచారు. చివర్లో శార్దూల్ అదరగొట్టాడు. దీంతో నిర్ణీత 20 ఓవర్లలో ఢిల్లీ 5 వికెట్ల నష్టానికి 215 రన్స్ చేసింది. కేకేఆర్ బౌలర్లలో నరైన్ రెండు వికెట్లు, రస్సెల్, వరుణ్ చక్రవర్తి, ఉమేశ్ యాదవ్ చెరో వికెట్ సాధించారు.

## ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ,లోకాయత ప్రచురణలు "పుస్తకావిష్కరణ మహోత్సవం"



విజయవాడ :విజయవాడ ' మాకినేని బసవపున్నయ్య విజ్ఞనకేంద్రంలో "అభినవ అంబేద్కర్, మహాకవి డాక్టర్ కత్తి పద్మారావు అధ్యక్షతన జరిగినది. పుస్తకవిష్కరణలు-1: ఒక అస్పృశ్యని యుద్ధ గాధ 2వ భాగమును కారంచేడు బాధితుల కమిటీ సంఘం పెద్దలు. 2- భారతదేశ చరిత్ర- 2వభాగం ను పార్లమెంటు సభ్యుడు( తమిళనాడు)తొల్ తీరుమావల్ వన్ ,3- ఒక అపస్పృస్య యుధగాధ 1వ భాగం ను వేమూరు శాసనసభ్యులు శ్రీ మెరుగునా గార్జున ఆవిష్కరించారు . ఈ కార్యక్రమంలో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆంధ్ర ప్రదేశ్ దేశ్ స్టేట్ కోఆర్డినేటర్ నమ్మి.అప్పారావు, ట్రెజరర్ గురజాల.శ్రీనివాసరావు, నమ్మి కిరణ్, పీతల అప్పాజీ కత్తి పద్మారావు సన్మానించి వారి రచనలను తీసుకోవడం జరిగింది.

## ఘనంగా కెనరా బ్యాంకు యస్సి యస్టీ ఉద్యోగుల రాష్ట్ర మహాసభ వేడుకలు

**ముఖ్యఅతిథి డా. యస్కె.రాజు, ఐఏఎస్**



కెనరా బ్యాంకు యస్సి యస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో,ఏ పి స్టేట్ సెక్రటరీ కే.వి. రత్నం నిర్వహణలో, విజయవాడ నగరంలో మలినేని ఫంక్షన్ హాలు నందు రాష్ట్ర మహాసభ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి



ముఖ్య అతిథులుగా ఐఏఎస్ అధికారి పంజాబ్ చీఫ్ ఎలక్షన్ కమిషనర్, డా. యస్కె.రాజు, జాతీయ ప్రతినిధులు, పాట్న నుండీ ప్రధాన కార్యదర్శి వీరేందర్ ప్రసాద్, బెంగుళూరు నుండీ కోశాధికారికే.కుమార్, అనంతపురం నుండీ డి. కృష్ణమూర్తి, ఆత్మీయ అతిథులుగా AISCSTGOWA ప్రధాన కార్యదర్శి వి.యం. రవిశంకర్, గౌరవ ఆహ్వానితులుగా కెనరాబ్యాంకు డి.యం.దావీదులు హాజరైనారు,తొలుత డా అంబేద్కర్ మరియు కెనరా బ్యాంకు వ్యవస్థాపకులు ఏ. సుబ్బారావు పాయ్ గార్ల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించగా, జె సురేష్ అంబేద్కర్ గీతం ఆలాపనతో సభ ప్రారంభమైంది.రవిశంకర్ మాట్లాడుతూ చదువుకుని రిజర్వేషన్ లలో ఉద్యాగాలు చేస్తున్నవారు తమ పిల్లలకు రిజర్వేషన్ లేకుండా చదివించి, ఉద్యోగాలుచేస్తే, గ్రామీణ పేదవర్గాలకు అవకాశం దక్కేలా, రిజర్వేషన్ లు వదులు కోవాలన్నారు.ముఖ్య అతిథి రాజు ఐఏఎస్ మాట్లాడుతూ, రిజర్వ్ బ్యాంకు రూపకర్త డా అంబేద్కర్, వారివల్ల ఎన్నో బ్యాంకులు వచ్చి ఎందరికో ఉద్యోగాలు, దేశ ప్రగతికి దోహదం చేస్తున్నాయన్నారు. ఇన్ని వేలమంది యస్సియస్టి ఉద్యోగులుండి స్వతంత్రంగా ఒక బ్యాంకు నెలకొల్పలేదన్నారు. మీరే స్వంత బ్యాంకు ద్వారా మీరే ఉన్నతధికారుల స్థాయినుండి, ఉద్యోగులుగా మీరే పనిచేస్తూ, సమాజాభి వృద్ధికి పాటుపడాలన్నారు. అంబేద్కర్ బోదించిన మూడు సూత్రాలకు అదనంగా రిక్లెయిమ్ పేరుతొ ఈ దేశంలో మనమేం పోగొట్టుకున్నామో అవి తిరిగి సాధించు కోవాలన్నారు. పూలే పెరియార్, కాన్షిరాం వంటి ఎందరో మహనీయుల స్ఫూర్తితో ఉద్యోగులు సమాజంలో మమేకం కావాలన్నారు.సంఘం నాయకులు మాట్లాడుతూ కెనరా విద్యాజ్యోతి పథకం ద్వారా విద్యార్థినులకు మెరిట్ స్కాలర్ షిప్పులు, ఎడ్యుకేషన్ లోన్లు ద్వారా సేవలాందిస్తున్నారని, అలాగే, బ్యాంకు ప్రధాన కార్యాలయం బెంగళూరుకు అతి సమీపంలో జై భీమ్ భవన్ పేరిట, స్వంత కార్యాలయం నిర్మించు కున్నమన్నారు. సంఘం ఎంతో మంది ఉద్యోగులకు నేరుగా వారి సమస్యలకు పరిష్కారం లో బాధ్యత గా పనిచేస్తోందన్నారు.చివరగా కృష్ణమూర్తి మాట్లాడుతూమాపిల్లలకు సంగీతం నేర్పించాము. నా సహచరి జ్యోతి జేకే ఇండస్ట్రీస్ పేరిట పరిశ్రమిక రంగంలో అడుగు పెట్టారని, ఇలా మనవర్గాలు సంగీత, సాహిత్య, క్రీడా రంగాలు, పారిశ్రామిక రంగాల్లో ప్రవేశించి, ఖ్యాతి నొందాలన్నారు.కేవీ రత్నం మాట్లాడుతూ : సభ్యులకు ప్రొమోషన్స్, ట్రాన్ఫర్స్, విధులలో సమస్యలు ఉంటే సంఘం దృష్టికి తెస్తే, సర్కిల్ యాజమాన్యంతో, చర్చించి, పరిష్కారం చేస్తామన్నారు. మన జీఎం కళ్యాణి మేడంగారు యస్సియస్టి ఉద్యోగుల పట్ల ఎంతో సానుకూలంగా వున్నారన్నారు.చివరగా ఏడుకొండలు %ఎశీం% ఇతరులు మాట్లాడుతూ ఉద్యోగులు ఐక్యతతో, మెలగాలన్నారు. అతిథులకు శాలువాతో సముచితంగా సత్కరించారు. సెంట్రల్ నాయకుడు జయరాజ్ వందన సమర్పణతో సభికులను ఆకట్టుకున్నారు.సభ ముఖ్య నిర్వాహక నాయకులు దినేష్, సంతోష్, అనిల్, రాజు, నాయకులు నోలి, ప్రసాదరావు, చంద్రమౌళి, సురేష్, రాజేందర్ అన్నిజిల్లాల నుండీ దాదాపు 200 మంది సభ్యులు హాజరైనారు. జైభీమ్ నినాదాలతో సభ్యులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## రాజీనామాకు సిద్ధపడ్డ మాజీ హెూంమంత్రి మేకతోటి సుచరిత!

(మొదటి పేజీ తరువాయి)

మిగతా మినిస్టర్స్ అందరినీ కొనసాగిస్తూ.. తనను మాత్రం పదవి నుంచి తప్పించడానికి తాను ఏం తప్పు చేశానని ప్రశ్నిస్తున్నారు.. కాగా, స్పీకర్ ఫార్మాట్?లో ఎమ్మెల్యే పదవికి సైతా రాజీనామా చేయడానికి సిద్ధపడ్డట్టు తెలుస్తోంది. అయితే రెండురోజులుగా తమ కుటుంబసభ్యులు ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డిని కలవడానికి ప్రయత్నించినా పట్టించుకోవడం లేదని పార్టీలో తమకు ఇదేనా ప్రయారిటీ అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## లూథరన్ చర్చ్ ఆధ్వర్యంలో ఘనంగా మట్టల ఆదివారం వేడుకలు



వినుకొండ ఏప్రిల్ 10(ప్రజాపాలన ప్రతినిధి): వినుకొండ మండలం లోని విఠంరాజుపల్లి గ్రామంలో మట్టల ఆదివారం కార్యక్రమాన్ని సండే స్కూల్ పిల్లలతో చర్చి పాస్టర్ రవికిరణ్ ఆధ్వర్యంలో గ్రామ వీధులలో యేసయ్యకు జయము జయము అను నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సండే స్కూల్ పిల్లలకు యేసుక్రీస్తు మనందరి పాపాలు కడిగి,ఈ లోకంలో వున్న ప్రతి ఒక్కరిని రక్షించండానికి వచ్చారని,మట్టల ఆదివారం గురించి కొన్ని మాటలు చెప్పారు .ఈ కార్యక్రమం లో సండే స్కూల్ పిల్లలు,డెలిగేట్ పి జె దాసు, అడిషనల్ డెలిగేట్ గురవయ్య, సంఘ పెద్దలు, పి సి సి మెంబర్లు, స్త్రీల సమాజం వారు, యవ్వనస్థులు తదితరులు పాల్గొన్నారు

## మండలం లో ఘనంగా మట్టల ఆదివారం



చందోలు ఏప్రిల్ 10 (పిట్టలవాని పాలెం)ప్రజాపాలన :మండలంలో క్రైస్తవ సోదరులు భక్తి శ్రద్ధలతో ఘనంగా మట్టల ఆదివారం నిర్వహించారు. అన్ని చర్చిలలో ఉదయం నుంచే ఈత చెట్టు కొమ్మలతో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈస్టర్‌కు ముందు వచ్చే ఆదివారాన్ని మట్టల ఆదివారంగా క్రైస్తవులు పాటిస్తుంటారు. క్రీస్తు ప్రభువును దేవుని కుమారునిగా, శాంతి దూతగా సర్వమానవాళికి రక్షకుడిగా అంగీకరిస్తూ బెతానియా గ్రామం నుంచి యెరుషలేము వరకు గాడిదపై నగర పురవీధుల్లో ఊరేగించినట్లు బైబిల్ చెబుతోంది. ఆ ఊరేగింపులో ఆయనను శాంతి దూతగా, దేవునిగా అంగీకరిస్తూ వస్త్రాలను పరచి చేతిలో ఈత మట్టలతో విశ్వాసులు పాల్గొన్నారు. దానిని పాటిస్తూ ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులు ఈస్టర్ పర్వదినానికి ముందు వచ్చే ఆదివారాన్ని మట్టల ఆదివారంగా నిర్వహిస్తున్నారు. ఛందోలు పెద్ద హరిజన వాడలో చిన్నారుల ప్రదర్శన ఆకట్టుకుంది. మండలంలోని అన్ని చర్చిలలో భక్తి శ్రద్ధలతో క్రైస్తవులు ప్రార్థనలు నిర్వహించి మట్టల ఆదివారం జరుపుకున్నారు. పలు గ్రామాల్లో చిన్నారులు మట్టలకు పూలను అలంకరించి గీతాలు పాడుకుంటూ ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ విజయరాజు, వీరయ్య, ఫాస్టర్ బాబూరావు మత పెద్దలు తదితరులు పాల్గున్నారు.

# అమాత్య పదవులపై రాష్ట్ర వ్యాప్తంగా ఆసక్తి

**అన్నాయ్..!.**

**మన సార్ కి అవకాశం ఉందా..లేదా?!!**

**మంత్రి యోగం ఎవరికంటూ సామాన్య ప్రజలు సైతం ఆరా**

**మీడియా ప్రతినిధులకు పెరిగిన ఫోన్ల తాకిడి**

**మంత్రి పదవులనూ వదలని బెట్టింగ్ రాయుళ్లు**

సత్తెనపల్లి: ప్రజాపాలన :సార్.. మంత్రి పదవులు ఎవరికిస్తున్నారు? బాసు.. టెన్షన్ భరించలేకపోతున్నా.. మా ఎమ్మెల్యేకి మంత్రి పదవొస్తుందో రాదో చెప్పు?గురూ.. మా జిల్లాలో ఎవరెవరు మంతవ్రుతారు? తెలిస్తే చెప్పవా? ఏమండి.. పాత మంత్రులు ఎందరు ఉంటారు? కొత్తగా ఎవరొస్తారు?

ఇది ఇప్పుడు రాష్ట్రంలో ఏ ఇద్దరు కలిసినా సాగుతున్న సంభాషణ. ఏ ఒక్కర్ని కదిలించినా ఒక్కటే మాట.. 'మంత్రి అయ్యేదెవరు'?

రాష్ట్రవ్యాప్తంగా రైల్వే స్టేషన్లు, బస్టాండ్‌లు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, జనం గుమికూడే ప్రధాన కూడళ్లతోపాటు ఫోన్లలోను కొద్ది రోజులుగా మంత్రి పదవులు ఎవరికి అనేది ఆరా తీయడమే కన్పిస్తోంది. రాష్ట్రంలో ఎమ్మెల్యేల అనుచరులు, కార్యకర్తలు, అభిమానులు ఉత్కంఠతతో తీవ్ర ఉన్నారు. సామాన్య ప్రజలు సైతం మంత్రులెవరో ఆసక్తిగా తెలుసుకునే ప్రయత్నాలు చేస్తున్నారు

**మీడియా ప్రతినిధులకు ఫోన్ల తాకిడి**

కొత్త మంత్రివర్గ కూర్పు నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మీడియా ప్రతినిధులకు నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రుల నుంచి ఫోన్ల తాకిడి పెరిగింది. ఫోన్ చేసి మరీ మంత్రులెవరంటూ ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. అదేమంటే మీడియాకే మందు తెలుస్తుందనేగా మీకు చేస్తున్నదంటూ ఒకింత బెదిరిస్తున్నారు. సమాచారం



రాబట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. మీడియా ప్రతినిధులకు వచ్చిన కొన్ని ఫోన్లతో కొన్ని ఆసక్తికర అంశాలు ఇలా ఉన్నాయి..

శ్రీను: అన్నా నమస్తే.. మంత్రి పదవులు ఎవరెవరికి ఇస్తారన్నా?

విలేకరి: ఏమో అన్నా.. నాకెలా తెలుస్తుంది.

శ్రీను: అదేంటన్న మీ మీడియాకే మందు తెలుస్తుంది కదా?

విలేకరి: సమీకరణలు, మార్పులు, కూర్పులను ఏదో కొద్దిగా అంచనా వేసి కథనాలు ఇస్తుంటాం. అన్నీ మాకే తెలుసని నీవనుకుంటే ఎలా అన్నా?

శ్రీను: సరే.. కొంచెం తెలిస్తే చెప్పండన్నా?

విలేకరి: అలాగే ఏదైనా తెలిస్తే చెబుతాను

(మరొ ఫోను కాల్.

మోహన్: సార్.. మంత్రుల లిస్ట్ వచ్చిందా?

విలేకరి: లేదండి.. అధికారికంగా విడుదల చేసాకే పూర్తి స్పష్టత వస్తుంది.

మోహన్: అదేంటి.. కొన్ని చానెళ్లలో ఏకంగా మంత్రుల జాబితాను వేసేస్తున్నారు కదా?

విలేకరి: ఉహాగానాలు వంద వస్తుంటాయి. ప్రభుత్వ అధికారిక ప్రకటనతోనే స్పష్టత వస్తుంది.

మోహన్: మా జిల్లాలో పేర్లు ఏమైనా తెలిశాయా బాసూ..

విలేకరి: జిల్లాలు, సామాజికవర్గాలవారీగా మంత్రులను సీఎం ఎంపిక చేస్తారంట. ఇప్పుడు మనం జిల్లాలో పలానా వాళ్లకు మంత్రి పదవి వచ్చేస్తోందని చెప్పలేం. ఎందుకంటే సామాజిక వర్గ సమీకరణల్లో ఒక్కటి మారితే మిగిలిన పేర్లపైన ప్రభావం పడుతుంది. సామాజిక సర్దుబాటులో ఉండే జాబితా కొంచెం క్లిష్టంగానే ఉంటుంది. మనం అంచనా వేయలేం.

(మరో ఫోన్ కాల్

గోపి: టెన్షన్ భరించలేకపోతున్నాం. మా ఎమ్మెల్యేకు మంత్రి పదవి వస్తుందంటారా?

విలేకరి: టెన్షన్ ఎందుకండి. సీఎం వద్ద మంత్రుల జాబితా ఉంటుంది. సోమవారం ప్రమాణస్వీకారం కాబట్టి ఆదివారమే మంత్రుల జాబితా ప్రకటిస్తారని అంటున్నారు. మరో 2 గంటలు ఓపిక పడితే మీ టెన్షన్‌కు తెరపడుతుంది.

గోపి: ఏమోనండీ.. ఈ టెన్షన్ ఎక్కువైపోతోంది. తెలిస్తే చెప్పండి ప్లీజ్.

విలేఖరి: అలా

మంత్రి పదవులపైనా బెట్టింగ్‌లు సందట్లో సడేమియా అన్నట్టు బెట్టింగ్ రాయుళ్లు ఈ అంశాన్ని కూడా వదల్లేదు. పాత మంత్రుల్లో ఎంత మంది కొనసాగుతారు? కొత్తగా ఎంత మందికి ఇస్తారు? ఏఏ ఎమ్మెల్యేలు మంత్రులు అవుతారు? ఏ జిల్లాలో ఎవరెవరికి మంత్రి పదవులు దక్కుతాయి? ఎవరికి ఏ శాఖ ఇచ్చే అవకాశం ఉంది? అనే అనేక కోణాల్లో పందేలు కడుతున్నారు. ప్రధానంగా ఉభయ గోదావరి జిల్లాలు, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో ఈ తరహా బెట్టింగ్‌లు జరుగుతున్నట్టు సమాచారం.

## తెల్లబాడు గ్రామంలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం వేడుకలు



వినుకొండ ఏప్రిల్ 10(ప్రజాపాలన ప్రతినిధి): శ్రీ రామ నవమి సందర్భంగా తెల్లబాడు గ్రామంలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. అలాగే నూజెండ్ల మండలం పరిధిలోని పలు గ్రామాల్లో శ్రీ సీతారాముల కళ్యాణం వేడుకలు ఘనంగా జరిగాయి. పుణ్య దంపతులు పీటల పై కూర్చొని సీతారాముల కళ్యాణం మహోత్సవం నిర్వహించారు. అనంతరం వేద పండితుల మంత్రాలతో సీతారాముల వారికి తలంబ్రాల కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల్లో తీర్థ ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

## ఎస్సీ హాస్టల్ విద్యార్థినిలకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ



వినుకొండ ఏప్రిల్ 10(ప్రజాపాలన ప్రతినిధి): జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు కమలా రామ్ వారి తల్లిదండ్రులైన గొంట్లా వెంకమ్మ రంగయ్య మెమోరియల్ ట్రస్ట్ తరపున వారి జ్ఞాపకార్థం ఎస్సీ హాస్టల్ లో వంద మంది విద్యార్థినులకు నోట్ బుక్స్ ,పెన్నులు బహుకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులైన ఏ. నాగేశ్వరరావు , జన విజ్ఞాన వేదిక నాయకులు మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులను, గురువులను గౌరవిస్తూ చక్కగా విద్యను అభ్యసించాలని వివరించారు. కమలా రామ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణ కలిగి ఉండాలని ప్రతి ఒక్కరూ ఇతరులకు చేతనైన సహాయం చేయాలని కోరారు. మరియు మంచిగా చదివి మంచి మార్కులు సాధించి భావిభారత పౌరులుగా ఎదగాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిహెచ్. రఘు ,జి.జ్యోతి ,యమ్.రవి , మరియు హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం: ఎమ్మెల్యే మల్లాది విష్ణు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు మల్లాది విష్ణు అన్నారు. సత్యనారాయణపురం వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎస్. ఎన్. పురం పార్క్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని స్థానిక కార్పొరేటర్ శర్వాణి మూర్తితో కలిసి ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లాది విష్ణు మాట్లాడుతూ.. గత తొమిదేళ్లుగా క్రమం తప్పకుండా ప్రతి వేసవిలోనూ చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్న వాకర్స్ అసోసియేషన్ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. వేసవి కాలంలో చలివేంద్రాలు ప్రజల దాహార్తిని తీర్చడానికి దోహదపడతాయన్నారు. ముఖ్యంగా ఈ ప్రాంతానికి వచ్చే వాకర్స్, విద్యార్థుల దాహార్తిని తీర్చేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. పాదచారులు, నగర ప్రజలు, ఆటో డ్రైవర్లు, చిరు వ్యాపారులు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే ప్రధాన కూడళ్ల వద్ద, రద్దీ ప్రాంతాలలో చలి వేంద్రాలను ఏర్పాటు చేసేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే చేతులమీదుగా పానకం, వడపప్పు, మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసీపీ డివిజన్ కోఆర్డినేటర్ దోనేపూడి శ్రీనివాస్, వర్తక సంఘం నాయకులు మైలవరపు రాము, వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొత్తూరు తుకారాం బాబు, సభ్యులు వరప్రసాద్, వెంకట భాగ్యరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శరవేగంగా నగర శివారులో నిర్మాణమవుతున్న మహిమాన్విత శ్రీ జేష్ఠ లక్ష్మి సమేత శ్రీ శనీశ్వర స్వామి దేవస్థానము



వినుకొండ ఏప్రిల్ 09(ప్రజాపాలన ప్రతినిధి): దేశంలోనే రెండవదిగా మన రెండు తెలుగు రాష్ట్రాల లోనే మొట్టమొదటి సారిగా ఆగమ శాస్త్ర విధానాలతో శరవేగంగా మన వినుకొండ పట్టణ నగర శివారులో నిర్మాణమవుతున్న మహిమాన్విత శ్రీ జేష్ఠ లక్ష్మి సమేత శ్రీ శనీశ్వర స్వామి దేవస్థానమునకు గడచిన వారం రోజులలో భక్తుల దేవస్థానం వద్ద స్వయంగా విచ్చేసి సమర్పించిన విరాళములు. రెండు లక్షల 29 వేల 96 రూపాయలు అని ఆలయ కమిటీ అధ్యక్షులు జానపాటి. పరమేశ్వరరావు, తెలిపార. వినుకొండ పట్టణం పున్నమి టవర్స్ లో నివాసం ఉంటున్న మండవ. కృష్ణరాయలు, ధర్మపత్ని ఆదిలక్ష్మి, ఒక లక్ష నూట పదహారు రూపాయలు. వినుకొండ పోలేరమ్మ బజార్ కు చెందిన .పువ్వాడ. రామలింగేశ్వర రావు, ధర్మపత్ని లక్ష్మీ గురు వర్ధని, 17 వేల పదహారు రూపాయలు. వినుకొండ టౌన్ పల్నాడు రోడ్డు విష్ణుకుండి నగర్ కు చెందిన వీరి శెట్టి. శేషయ్య ,ధర్మపత్ని కోటి రత్నమ్మ, 25 వేల రూపాయలు. వినుకొండ టౌన్ శృంగార వనం కు చెందిన సుంకర. శ్రీనివాస రావు, ధర్మపత్ని మాధవి, 22వేల నూట పదహారు రూపాయలు. వినుకొండ టౌన్ రానా హుస్సేన్ పంజా వెనక బజార్ కు చెందిన ముద్ద పాటి. ఏడుకొండలు, ధర్మపత్ని అంజమ్మ ,17 వేల నూట పదహారు రూపాయలు. వినుకొండ శావల్యాపురం మండలం వెలమ వారి పాలెం జూపల్లి. వెంకటేశ్వర్లు, ధర్మపత్ని శ్రావణి, పావు కేజీ వెండి మరియు 18 వేల నూట పదహారు రూపాయలు. గుంటూరు టౌన్ శ్రీనివాస రావు, తోట వద్దగల తిరుమలశెట్టి. గిరి శ్వేత సాయి, 18 వేల 500 రూపాయలు. హైదరాబాద్ చర్లపల్లి కి చెందిన జగదాంబ ప్యాకింగ్ ఇండస్ట్రీస్ కె. రాజు, ధర్మపత్ని కల్పన, 11 వేల 116 రూపాయలు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జానపాటి. పరమేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కోటా. కామేశ్వరరావు, ఉపాధ్యక్షులు రేవెల్ల. శ్రీనివాసరావు, కామిశెట్టి. గురువులు, సెక్రెటరీ కూరాకుల. రాము, సహాయ కార్యదర్శులు తెలగం శెట్టి. కేశవ బాబు, శాసనాల. నాగేశ్వరరావు, కోశాధికారి బూదాటి. సాయికృష్ణ, సహాయ కోశాధికారి రామడుగు. కోటేశ్వరరావు, మరియు 30 మంది సభ్యులు పాల్గొన్నారు.

## ఇమ్మానియేల్ తెలుగు బాప్టిస్ట్ చర్చి ఆధ్వర్యంలో యేసయ్యకు జయము జయము నినాదాలతో ర్యాలీ



వినుకొండ ఏప్రిల్ 10(ప్రజాపాలన ప్రతినిధి):పట్టణంలోని ఇమ్మానియేల్ తెలుగు బాప్టిస్ట్ చర్చి ఆధ్వర్యంలో పట్టణంలో మట్టల ఆదివారం కార్యక్రమాన్ని సండే స్కూల్ పిల్లలతో చర్చి పాస్టర్ ఫిలిప్ ఆధ్వర్యంలో ఏ బీ ఎం కాంపౌండ్ కొత్తపేట రైల్వే స్టేషన్ పురవీధుల నందు ర్యాలీ ఏసుక్రీస్తు పునరుద్ధరణ ఆయన సందర్భమున యేసయ్యకు జయము జయము నినాదాలతో వీధులలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం చర్చి ఆవరణలో విద్యార్థులకు చర్చి మాజీ సెక్రటరీ పి. సాల్మన్ రాజు, ఉచితంగా వాటర్ బాటిల్స్ అందజేశారు. ఈ కార్యక్రమానికి సిహెచ్. రామయ్య ,పచ్చి గొర్ల. ప్రభాకర్, అట్టెం పూడి. నాగేశ్వరరావు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## వాడవాడలా ఘనంగా రాములోరి కళ్యాణం



నందిగామ ఏప్రిల్ 10 ప్రజాపాలన ప్రతినిధి: శ్రీరామనవమి ఉత్సవాలు వాడవాడలా భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు చాలాచోట్ల నూతన పందిళ్ళు వేసి సీ తా రాముల వారి కళ్యాణం వైభవంగా జరిపించారు శ్రీరామనవమి మహోత్సవాలలో ఎమ్మెల్యే మొండి తో క జగన్ మోహన్ రావు పాల్గొన్నారు.చందర్లపాడు మండలం లోని బొబ్బెళ్ళపాడు గ్రామంలోకంచికచర్ల పట్టణంలోని రామాలయంలో మరియు పలు పంది ళ్ళలో నందిగామ పట్టణంలోని మెయిన్ బజార్ నం దు సీతారామాంజనేయస్వామి దేవాలయంలో నిర్వ హించిన సీతారాముల కళ్యాణంలో అయన పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు ప్రజలు తదితరు లు విరివిగా పాల్గొన్నారు

## అత్యంత వైభవంగా శ్రీ సీతారాములు కళ్యాణ మహోత్సవం



వినుకొండ ఏప్రిల్ 10(ప్రజాపాలన ప్రతినిధి): పట్టణంలోని పుట్ట భక్తుని ఆంజనేయ స్వామి గుడి ఆవరణలో శ్రీ సీతారాములు కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా కన్నుల పండుగగా అద్భుతంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి స్వామి కళ్యాణం పీటలపై దంపతులు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు నిర్వహించారు అనంతరం భక్తులకు వడపప్పు పానకం అందజేశారు. ఆలయ కమిటీ సన్నీ శెట్టి .అప్పారావు ,సన్నీ గండ్ల .కోటేశ్వరరావు, బాల రావు, కే సీతారామయ్య గుండా. నరసింహారావు, గుర్తు పల్లి. మల్లికార్జున, ఎ మహేష్ తదితరులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## మట్టల ఆదివారం వేడుకలు



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్ 10: రోమన్ క్యాథలిక్ చర్చి మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మట్టల ఆదివారం వేడుకల్లో పెద్ద సంఖ్యలో క్రైస్తవ విశ్వాసులు పాల్గొన్నారు. తొలుత ఆర్సీఎం చర్చి ప్రాంగణంలో విజయవాడ సెయింట్ పాల్ చర్చ్ ఫాదర్ వినోద్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ప్రభుత్వంలోని క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో నిర్వహించే 40రోజుల లెంట్ డేస్ ముగింపు చివరి ఆదివారాన్ని , మానికొమ్మల ఆదివారంగా పిలుస్తూ క్రైస్తవ విశ్వాసులు భక్తిశ్రద్ధలతో క్రీస్తు దేవుని ప్రార్థిస్తారని ఫాదర్ గంట ప్రవీణ్ తెలిపారు.లోక రక్షకుడైన క్రీస్తు దేవుని కృపతో లెంట్ డేస్ చివరి దశకు చేరుకున్నాయని, పవిత్ర శ్రమ దినాల కాలంలో క్రీస్తు అనుసరించిన విశ్వాసులు, జీవితాంతం అదే మార్గంలో పయనించాలని సెయింట్ పాల్ చర్చ్ ఫాదర్ వినోద్ సూచించారు. ఈ కార్యక్రమంలో సెయింట్ కార్మెల్ మాత చర్చ్ ఫాదర్ బండి కిరణ్, మరియు సిస్టర్లు క్రైస్తవ విశ్వాసులు పాల్గొన్నారు.


"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేడ్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలుగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేడ్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.
ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

| | |
|---|---|
| 1. డాక్టర్ కె వరప్రసాద్, రిటైర్డ్ ప్రిన్సిపల్, స్నేహ క్లబ్ గవర్నర్,బాపట్ల, | Rs 1,000/- |
| 2. మండే ప్రభాకర్ రావు, జడ్పీ స్కూల్ అసిస్టెంట్, బాపట్ల, | Rs 1,000/- |
| 3. గోగులమూడి మరియన్న, హైదరాబాద్ | Rs 1,000/- |
| 4. జి రవి, మౌలాలి, హైదరాబాద్ | Rs 2,000/- |
| 5. దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మంథని నియోజక వర్గ శాసనసభ్యులు మరియు మాజీ మంత్రి | Rs 50,000/- |
| 6. గూడూరు సీతామహాలక్ష్మి , PARS ఏపీ స్టేట్ ఇంచార్జ్ &CWC మెంబర్ అఖిల భారత అవయవ శరీర దాతల సంఘం వ్యవస్థాపకురాలు, SPECT చైర్మన్. | Rs 1,00,000/- |
| 7.మండపాటి పరమానందకుమార్, అంబేద్కర్‌సేవ సమాజం. | Rs 2,000/- |
| 8.బండి ప్రేమ కుమారి, బాపట్ల | Rs 1,000/- |
| 9.నాగేంద్ర నాయక్, PARS కడప,రాజంపేట ఇంజనీర్స్ విభాగం సెక్రటరీ | Rs 1,000/- |
| 10.సీలం విద్యాసాగర్, సెక్రెటరీ & కారెస్పాండెంట్ ఎస్టీ మార్క్స్ లూథరన్ జూనియర్ కాలేజీ చీరాల | Rs 1,000/- |
| 11.కాగిత సుందర దాస్ టీచర్ స్నేహ క్లబ్ ప్రెసిడెంట్ | Rs 1,000/- |

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

ప్రజాపాలన

సంపాదకీయం

సోమవారం 11, ఏప్రిల్ 2022

# ఫ్రాన్స్‌కు పరీక్షా సమయం

యూరప్ ఖండమంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఫ్రాన్స్ అధ్యక్ష ఎన్నికల తొలి దశ పోలింగ్ ఆది వారం జరగబోతోంది. ఈనెల 24న జరగబోయే మలి దశకు ప్రధానంగా ఎవరు పోటీలో ఉంటారో ఈ పోలింగ్ ఫలితం తేల్చేస్తుంది. ప్రస్తుత అధ్యక్షుడు, మధ్యేవాద పక్ష నాయకుడు ఇమ్మానియేల్ మేక్రాన్ సునాయాసంగా గెలుస్తారని గత నెలలో వెలువడిన సర్వేలు చెప్పినా... ఇటీవల ఆయన ప్రత్యర్థి, తీవ్ర మితవాద పక్షనేత మెరైన్ లీ పెన్ తన స్థానాన్ని మెరుగుపర్చుకున్నారని తేలింది. తాను విజయం సాధిస్తే ప్రళయం ఖాయమని స్టాక్ మార్కెట్‌లు ప్రజల్లో అనవసర భయాలు సృష్టిస్తున్నాయని లీపెన్ అంటున్నారు. నిజానికి మేక్రాన్‌కు ఎన్నడూ లేనంత అనుకూల పరిస్థితులున్నాయి. కానీ ఆయన ఎన్నికల ప్రచారం ఆలస్యంగా మొదలుకావడమే లీ పెన్‌కు వరమైందని నిపు ణుల భావన. అయిదేళ్ల క్రితం జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో రెండో దశ ఎన్ని కల్లో 66 శాతం ఓట్లు సాధించినప్పుడు మేక్రాన్ వయసు 39 ఏళ్లు. నెపోలియన్ బోనపార్ట్ తర్వాత అంత చిన్న వయసులో ఫ్రాన్స్ అధ్యక్ష పీఠం దక్కించుకున్నవారు మరెవరూ లేరు. అయితే అప్పటి పరిస్థితులు వేరు. ఇరవై రెండేళ్ల తర్వాత 2012లో విజయకేతనం ఎగరేసిన సోషలిస్టు పార్టీ పాలనలో పూర్తిగా విఫలమై అప్రదిష్టపాలైంది. అధ్యక్షుడిగా పాలించిన హొలాండ్ అసమర్థుడిగా ముద్రపడి, చివరి సమయంలో బెనోయిట్ హమాన్‌కు పీఠం అప్పగించారు. ఆయన కూడా ప్రజలను ఆకట్టుకోలేకపోయారు. అటు లీ పెన్ తీవ్ర మితవాద భావాలతో జనాన్ని హడలెత్తించారు. తాను అధ్యక్షురాలిగా గెలిస్తే నాటో కూటమి నుంచి ఫ్రాన్స్‌ను తప్పిస్తానని, రష్యాతో సంబంధాలు మెరుగు పరుస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఇవన్నీ మార్కెట్లను బెంబేలెత్తించాయి. ఆ పరిస్థితుల్లో మేక్రాన్ సునాయాసంగా గెలిచారు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. తీవ్ర మిత భావాలు ఫ్రాన్స్ ప్రజానీకానికి రుచించడం లేదన్న నిజాన్ని లీ పెన్ గ్రహించారు. దానికితోడు ఉక్రెయిన్‌పై రష్యా దాడికి దిగడంతో ఆ దేశం ప్రస్తావన, పుతిన్ ప్రస్తావన ఆమె మానుకున్నారు. అలాగే వలసల విషయంలోనూ ఉదారంగా ఉంటున్నారు. ఏ దేశంలో కల్లోలం ఏర్పడినా వేలాదిమంది ఫ్రాన్స్‌కు వచ్చిపడి స్థానికుల అవకాశాలను దెబ్బ తీస్తున్నారని, దేశ భద్రతకు ముప్పుగా మారుతున్నారని 2017 ఎన్నికల్లో ఆమె విరుచుకుపడేవారు. తాను వచ్చిన వెంటనే వలసల నిరోధానికి చట్టం చేస్తాననేవారు. ఇప్పుడు మాత్రం అందుకు భిన్నంగా ఉక్రెయిన్ వాసులు మన సోదర సోదరీమణులేనని, వారిని ఆదుకోవడం మన కర్తవ్యమని లీ పెన్ చెబుతున్నారు. బ్రెగ్జిట్ అనంతరం బ్రిటన్ పడుతున్న అవస్థలు అందరికీ తెలియడంతో యూరొపియన్ యూనియన్(ఈయూ) నుంచి ఫ్రాన్స్ బయటకు రావాలన్న డిమాండ్‌ను ఈసారి ఆమె అటకెక్కించారు. ఆ మాటంటే ఓటమి ఖాయమని లీ పెన్‌కు అర్థమైంది. గతంతో పోలిస్తే ఆమె అభిప్రాయాలు సరళం కావడం ఓటర్లకు నచ్చి ఉండొచ్చు. అలాగని ఓటర్లలో ఆమె గురించిన భయాందోళనలు పూర్తిగా పోలేదు. ఎందుకంటే ఇప్పటికీ ఆమె ఈయూ నిబంధనలను బేఖాతరు చేసి విదేశీ కార్మికుల స్థానంలో ఫ్రాన్స్ పౌరులకే ఉద్యోగాలు కట్టబెడతామని హామీ ఇస్తున్నారు. అలాగే ముస్లిం మహిళలు బహిరంగ ప్రదేశాల్లో ఎక్కడా బురఖా వాడకుండా చర్యలు తీసుకుంటానంటున్నారు. అయితే ఉక్రెయిన్‌పై దాడి తర్వాత పుతిన్‌పై జర్మనీ వగైరా దేశాల్లో ఏర్పడిన అభిప్రా యమే ఫ్రాన్స్‌లోనూ ఉంది. యూరప్ ఖండానికి ఆయన ముప్పుగా పరిణమిస్తాడన్న భయాందో ళనలున్నాయి. లీపెన్ ఇప్పుడు పుతిన్ ప్రస్తావన మానుకుని ఉండొచ్చు. కానీ ఆమె గెలిస్తే ఫ్రాన్స్ సంక్షోభంలో కూరుకుపోతుందనీ, అది అంతిమంగా ఈయూ దేశాల్లో ప్రజాస్వామ్య వ్యవస్థలను విచ్ఛిన్నం చేసి పుతిన్‌కు పరోక్షంగా తోడ్పడుతుందనీ నమ్ముతున్నవారున్నారు. లీ పెన్ ధోరణులు పుతిన్‌కే ఉపయోగపడతాయని భావిస్తున్నారు. అందువల్ల తొలి దశలో మేక్రాన్ కంటే ఆధిక్యత తెచ్చుకున్నా, రెండో దశలో ఆమె దెబ్బతినడం ఖాయమని నిపుణులు విశ్లేషిస్తున్నారు. అధికారంలో ఉన్నవారు సమర్థవంతమైన పాలన అందిస్తేనే ప్రజలు వారికి మరోసారి అధి కారం కట్టబెడతారు. అంతేతప్ప ఏవో సాకులు వెదికి, ఎవరివల్లనో ముప్పు వస్తుందని భయపెట్టి ఓట్లడిగే రోజులు పోయాయి. కనీసం ఫ్రాన్స్ ప్రజానీకం అలాంటి అధినేతలను విశ్వసించరు. మేక్రాన్‌ను ఆ విషయంలో మెచ్చుకోవాలి. ఆయన చెప్పినవన్నీ చేసి ఉండకపోవచ్చుగానీ ఆర్థికంగా ఫ్రాన్స్‌ను మెరుగ్గా నిలిపారు. దాదాపు పాతికేళ్ల తర్వాత ఈయూలో ఫ్రాన్స్ పలుకుబడిని పెంచారు. అటు కార్పొరేట్ సంస్థల పన్నులనూ తగ్గించారు. ఇటు మధ్యాదాయ వర్గాలకూ పన్ను పోటు తగ్గించారు. నిరుద్యోగిత 7 శాతానికి పరిమితం చేస్తానన్న మేక్రాన్ 2017 నాటి వాగ్దానానికి కరోనా గండికొట్టింది. కానీ ఆయన అన్ని రకాల చర్యలూ తీసుకుని ఆ హామీని నెరవేర్చారు. వీటితోపాటు ఉగ్ర దాడుల తర్వాత మితవాద ఓటర్ల మనసు గెల్చుకోవడానికి దేశ ముస్లిం జనాభాను 'విదేశీ ప్రభావం' నుంచి తప్పించడానికంటూ నిరుడు ఒక చట్టం తీసుకొచ్చారు. ఫ్రాన్స్ శతాబ్దాలుగా నమ్ముతున్న ఉదారవాద విలువలకు ఈ చట్టం సమాధి కట్టిందని వామపక్ష, ఉదారవాద పక్ష నేతలు ఆరోపించగా... మత ఉగ్రవాదం కట్టడికి ఇది సరిపోదని మితవాదులు విమర్శించారు. మొత్తానికి మేక్రాన్, లీ పెన్‌ల మధ్య ఓట్ల శాతం వ్యత్యాసం తగ్గిందన్న తాజా సర్వేల జోస్యం ఫ్రాన్స్‌లో కలవరం రేపుతోంది. ఆదివారం పోలింగ్ మాటెలా ఉన్నా 24న జరిగే తుది ఎన్నికల నాటికైనా మేక్రాన్ పుంజుకుంటారా లేదా అన్నది వేచి చూడాలి.

# అణగారిన వర్గాల విముక్తి ప్రదాత జ్యోతిరావు పూలే

**195 వ జయంతి సందర్భంగా నివాళులర్పిస్తూ...**

**డాక్టర్ యం. సురేష్ బాబు, రాష్ట్ర అధ్యక్షులు, ప్రజా సైన్స్ వేదిక**



జ్యోతిరావు పూలే మహారాష్ట్రలో పూణే జిల్లాలోని ఖానవలి ప్రాంతంలో 1827 ఏప్రిల్ 11న జన్మించారు. స్వాతంత్రోద్యమ కాలంలోకంటే ముందు నుంచి నిజాయితీ గల గొప్ప నాయకత్వ లక్షణాలున్న ఆలోచనాపరులు, సామాజిక శాస్త్రవేత్తలు, మరియు విద్యావేత్తల ప్రయోగాలు మన ఆలోచనలకు మార్గనిర్దేశం చేయడానికి దిక్సూచిగా మహాత్మ జ్యోతిరావుపూలే అన్ని వర్గాల ప్రజల కోసంపనిచేశారు. ఆ రోజులల్లో త్యాగం, అంకితభావం, కృషి, పట్టుదల, ఆదర్శం, అభ్యుదయం, ఆచరణ గీటురాయిగా ఉండేవి. అణచివేతల నుండి అనేక శ్రేణులు తమ గళాన్ని వినిపించారు. స్వతంత్ర అంశం ఒక పోరాట రూపం దాల్చిన, అస్తిత్వ ఉద్యమాలు తమ వంతు పాత్ర ద్విగుణీకృతంచేశాయి. అంబేద్కర్‌కంటే ముందే 18శతాబ్ది మహాత్మా పూలే, సావిత్రి బాయిపూలే కృషిని సాహసోపేతంగా తీసుకెళ్లారు. భారతదేశంలో మనకు అలాంటి ఒక ఆలోచనాపరుడు, ఉపాధ్యాయుడు, విద్యావేత్త మరియు సామాజిక విప్లవకారుడు మహాత్మా జోతిబా పులే. 18 వ శతాబ్దంలో మహారాష్ట్రలో నివసిస్తూ మహిళాభ్యుదయం మరియు వెనుకబడిన ప్రజల కోసం పనిచేశారు. భారతదేశంలో విద్య అసమానత మరియు సమాన విద్యావకాశాలు ప్రస్తుత సవాళ్లకు అతని ఆలోచనా సరళి ఇందులోమంచిని అమలు చేయడానికికృషి చేయాల్సిన అవసరం ఎంతో ఉంది. అతని ఆలోచనలు విప్లవాత్మకమైనవి. ప్రాథమిక విద్యను విశ్వవ్యాప్తం చేయడం అతని ఏకైక లక్ష్యం. మహాత్మా జ్యోతిబా పులే ప్రాథమిక విద్య యొక్క అవసరం, ప్రాథమిక ఉపాధ్యాయుని యొక్క ముఖ్యమైన లక్షణాలు మరియు ప్రాథమిక విద్య యొక్క పాఠ్యాంశాలపై దృష్టి పెట్టారు. అట్టడుగు కులాల, మహిళా విద్య యొక్క అభ్యున్నతికి ఆయన ప్రాముఖ్యత ఇచ్చారు మరియు ఆ సమయంలో దీనికి అవసరమైన చర్యలు తీసుకున్నారు. అతని భార్య మాత సావిత్రిబాయి పూలే ప్రథమ మహిళ గురువుగాతీర్చిదిద్దారు. అతను చాలా గొప్ప ఆలోచనాపరుడు, సంస్కర్త, విద్యావేత్త మరియు సామాజిక విప్లవకారుడు. బ్రిటిష్ వారు నిష్క్రమించిన తరువాతఅగ్రవర్ణాలు, భూస్వామ్య పెత్తందారీ వర్గాలు దేశాన్ని కైవసం చేసుకున్నాయి. జాతీయోద్యమం మొత్తం బ్రాహ్మణ నాయకత్వంలోనే నడిచింది, కమ్యూనిస్టు నాయకత్వంలో కూడా బ్రాహ్మణులే ఉన్నారు. నేడు 89 శాతం పైగా ఉన్న దళిత, బహుజన, మైనారిటీ కులాలు పాలక వర్గఅగ్రకులాల తొత్తులుగా మారిపోయారు. దళిత బహుజనులు కేవలం కార్పొరేషన్ పదవులకోసం, ఉపకార వేతనాల కోసం చిన్న చిన్న రాయితీల కోసం అధికార పార్టీ ప్రజాప్రతినిధులదగ్గర మోకరిల్లడం వలన అపహాస్యం మవుతున్నాయి. ఆకలి ఎంత సహజమో, అన్నమెంత అవసరమో, విద్యతోపాటు అధికారం కూడా అంతే అవసరమని గుర్తించాలి. మానవ హక్కుల కోసం పోరాటం నడిపిన విప్లవకారుడు జ్యోతిరావు పూలే. భారతీయులంతా ఒకటే వారంతా సమానమే అనే భావనకు ఆద్యుడు ఆయన. విద్య అనేది మానవుడికి జ్ఞానద్వారాన్ని తెరుస్తుందని గ్రహించి నిమ్నవర్గాలకు సమాజంలో అట్టడుగున పడి ఉన్న వర్గాలకు జ్ఞానజ్యోతి చూపాడు. శతాబ్దాలుగా తమకంటూ ఒక ప్రతిష్టాత్మకమైన పరిధిని ఏర్పాటు చేసుకొని సమాజంపై పెత్తనం చలాయిస్తున్న ఆధిపత్య వర్గాలతో ఆయన ఒంటరిగా నిజాయితీగా పోరాడాడు. విద్యకు విజ్ఞానాన్ని గుత్త అధికారులుగా ఉన్న బ్రాహ్మణ వర్గం ఆయనకు అడ్డుగా నిలిచింది. నిమ్న వర్గాల హక్కుల కోసం ఆయన ఎంతగానో పోరాడవలసి వచ్చింది. సమాజంలో నిమ్న జాతులు, స్త్రీలు, కార్మికులు, కర్షకులు ఎలా దోపిడీకి గురవుతున్నారో ఎలా అణచివేయబడుతున్నారో చూసి వారికి ప్రతిఘటన మార్గం చెప్పారు. భారత రాజ్యాంగ రచయిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌పై జ్యోతిరావు పూలే సిద్ధాంతాల ప్రభావం చాలానే ఉంది. జ్యోతిరావును(1827-1890) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్(1891-1956) చూడనే లేదు. కారణం వారు సమకాలికులు కాకపోవడమే. క్రింది కులాల వారు విద్యావంతులు కావాలి అన్న ప్రబోధాన్ని ఆచరణలో పెట్టినందువల్ల బి.ఆర్. అంబేద్కర్ తండ్రి రాంజీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వంటి ప్రతిభావంతుని మన దేశానికి అందించగలిగారు. అందుచేతనే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు జ్యోతిరావ్ అంటే ఎనలేని గౌరవం. అందుచేతనే ఆయన రచించిన 'శూద్రులు ఎవరు?' అనే గ్రంథం జ్యోతిరావుకు అంకితం చేశాడు. సమాజం సమూలంగా మారాలని భావించిన పూలే దంపతులు బ్రాహ్మణ వితంతు మహిళలకు పుట్టిన అనాధ శిశువుల కోసం శరణాలయాన్ని ప్రారంభించారు. మహాత్మా జ్యోతిరావు పూలే గొప్ప సాంఘిక విప్లవకారుడు, హిందూ సమాజంలో శతాబ్దాలుగా నిస్సహాయులుగా పడి ఉన్న వారి కోసం జీవితాంతం శ్రమించిన త్యాగశీలి. ధర్మశాస్త్రాల ప్రామాణికతను వేద పురాణాల వాస్తవికతను ప్రశ్నించిన మానవతావాది. రిజర్వుడు స్థానాలనుండి గెలిచిన మన సోదరప్రజాప్రతినిధులు బహుజన రాజ్యం కోసం నోరు మెదపడం లేదు. రాజకీయ బానిసత్వం నెరుపుతున్నంత వరకు బహుజనులు రాజ్యాధికారాన్ని చేజిక్కించుకోలేరు. ఐక్య ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లౌకిక ప్రజాతంత్ర వాదులతో చేతులు కలిపి బహుజనులు రాజకీయ ఉద్యమాన్ని నడుపుకోవలసిన సందర్భం. వెనుకబడిన తరగతులకులగణన జరగక 92 సంవత్సరాలు కావస్తున్నది, 2011 లో యూపీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సామాజిక ఆర్థిక కుల గణన ఎస్ఇసిసి 2011 లో తప్పులున్నాయనితొక్కిపెట్టారు. గత మూడు సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వం బిసి కుల గణన పై బూటకపు ప్రకటనలు ఇస్తున్నదేతప్ప ఆచరణలో అమలు కాకుండా దాటివేస్తుంది. ఇప్పటికైనా వెనకబడిన తరగతులచెందిన నాయకులు అన్ని రాజకీయ పక్షాలు కేంద్రం పై ఒత్తిడి తీసుకురావాలి. ఉత్పత్తి కులాల వారి జీవితాలలో వెలుగును ప్రసాదించాలి.

# ప్రభువుల ఆంక్షలు, పరస్పర అవసరాలు!

పదిసంవత్సరాల కిందట ఇరాన్ రాజధాని టెహరాన్‌లో జరిగిన అలీనదేశాల సదస్సుకు అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ వెంట వెళ్లిన పాత్రికేయ బృందంలో ఈ వ్యాసకర్త కూడా ఉన్నాడు. ఆ సందర్భన ఒక గొప్ప, ప్రత్యేకమైన అనుభవం. అమెరికా ఆంక్షలు విధించిన దేశంలో పరిస్థితి ఎట్లా ఉంటుందో ప్రత్యక్షంగా చూడడానికి అది ఒక అవకాశం కల్పించింది. అమెరికా ఉగ్రవాదం అన్న శీర్షికతో ఆ సదస్సులో ఏర్పాటు చేసిన ప్రదర్శన, రూఢిపడిన అసత్యాలను బద్దలు కొట్టింది. వీసా, మాస్టర్ కార్డ్ చెల్లవు, గూగుల్, మైక్రోసాఫ్ట్ పనిచేయవు. డాలర్ బంగారం. కనిష్ఠమైన విలువతో దేశీయ కరెన్సీ. అయినా, ఆ దేశం బతికింది. తనను రాజకీయంగా ఏమాత్రం సమర్థించని గల్ఫ్ దేశాలలోనే, ప్రత్యేకమైన మార్గాల ద్వారా ఆంక్షలను అధిగమించే మార్గాలను కనిపెట్టింది. కట్టడి బిగునుకున్నప్పుడు రహస్యాన్ని ఆశ్రయించకతప్పదు. అట్లా, ఇరాన్‌కు అప్పుడు అవసరమైన రహస్య మిత్రుడు భారత్. భారత్‌కు, ఇరాన్‌కు సహస్రాబ్దాల స్నేహం. నరవర్గ వారసత్వంలోనూ, భాషావర్గ వారసత్వంలోనూ ఉత్తరభారతదేశమూ, పర్షియా సోదర ప్రాంతాలు. రెండు అగ్రరాజ్యాలూ మంచి ఊపు మీద ఉన్నప్పుడు కూడా, భారతదేశానికి తన సొంత ఆశలు తనకు ఉండేవి. దక్షిణాసియా ప్రాంతంలో పెద్దన్నగా వ్యవహరించాలని, కొన్నిటిని చేరదీయాలని, కొందరిని అదుపుచేయాలని, ఆర్థికంగా కూడా బలశాలి కావాలని మనదేశాన్ని పాలించిన శక్తులో, వ్యక్తులో అనుకున్నారు, ఆ ఆశలకు అనుగుణమైన కొన్ని సంఘటనలను, చర్యలను చరిత్రలో చూడవచ్చు. అట్లాగే, ఇరాన్ నుంచి చమురును నేరుగా తెప్పించుకోవడానికి ఒక ప్రత్యేక మార్గాన్ని, ఒక ఓడరేవును కూడా ఏర్పాటు చేసుకోవాలని భారతదేశం సంకల్పించింది. 1979లో ఇస్లామిక్ విప్లవం దగ్గర నుంచి, ఇరాన్ ఆర్థిక పరిస్థితులు అనేక ఒడిదుడుకులకు లోనయ్యాయి. అమెరికాతో నిత్యవైరం మాత్రమే కాక, ఇరాక్‌తో సుదీర్ఘకాల యుద్ధం ఆ దేశాన్ని బలహీనపరిచింది. భారత్--, ఇరాన్‌ల నడుమ ద్వైపాక్షిక సంబంధం ఉభయతారకంగా పనిచేసింది. ఇరాన్‌కు గోధుమలు కావాలి. భారత్‌కు చమురు కావాలి. అలీన సదస్సు తీర్మానాలు, చర్చలు సరే, భారత దౌత్యప్రతినిధులకు, వాణిజ్యరంగ ప్రతినిధులకు కావలసింది ఒకటే, గోధుమలు--చమురు వస్తుమార్పిడి ఒప్పందం కుదిరిందా లేదా అన్నదే వారికి ఆసక్తి. సహజంగానే మీడియా కూడా ఆ అంశం మీదనే గురిపెట్టింది. ఆంక్షల నడుమ బేరాలాడలేని స్థితిలో ఉన్న ఇరాన్‌కు గోధుమల ఎగుమతి భారత్‌కు మంచి లాభసాటి వ్యవహారం. చారిత్రక అనుబంధం సరే, దాన్ని ఆర్థిక సంబంధంలోకి అనువదించుకోకపోతే ఏమిలాభం? రష్యా మీద ఇప్పుడు, అమెరికా, దాని అనుచర దేశాలు విధిస్తున్న ఆంక్షలను చూస్తుంటే, చరిత్ర మరొక విడత ఆవృత్తమవుతున్నదనిపిస్తుంది. యుద్ధాల చేత, ఆక్రమణల చేత కునారిల్లిపోయిన ఇరాన్, ఇరాక్ లాంటి దేశాలే, బతికి బట్టకట్టడమే కాక ప్రతిఘటన కూడా ఇవ్వగలిగాయంటే, పీకలదాకా అణ్వస్త్రాలను కలిగి, అనేక మంది బాహాటపు, రహస్యపు మిత్రులను కలిగిన రష్యా ఆంక్షల వల్ల అణగారిపోతుందా? రష్యాతో కూడా చారిత్రక మైత్రి, సైనిక వాణిజ్యం కలిగి ఉన్న భారత్ అమెరికా ఆంక్షలను గౌరవించగలుగుతుందా? తన ఆంక్షలను గౌరవించకుంటే శత్రుదేశమే అన్న అమెరికా నిర్వచనం నుంచి తాను మినహాయింపు పొందగలుగుతుందా? 2014లో రష్యా క్రిమియాను ఆక్రమించుకున్న తరువాత కూడా అమెరికా కొన్ని ఆంక్షలు విధించింది. నేల మీద నుంచి ఆకాశ లక్ష్యాల వైపు దూసుకుపోయే ఎస్ 500 క్షిపణి వ్యవస్థను రష్యా నుంచి ఎవరూ కొనగూడదన్నది ఆ ఆంక్షల ఉద్దేశ్యాలలో ఒకటి. కానీ, భారతదేశం కొన్నది. పంజాబ్‌లోని ఐఎఫ్ స్థావరంలో దాన్ని నెలకొల్పింది కూడా. తన ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరించే దేశాలను అదుపు చేయడానికి రూపొందించిన 'కాట్సా' చట్టాన్ని ఇండియా మీద కూడా ప్రయోగించాలి, కానీ, చూసీ చూడనట్టు ఉండాలని నిర్ణయించుకున్నది. రష్యా చమురు కొనకూడదని అమెరికా తీసుకున్న నిర్ణయం, నేరుగా ఆ దేశపు యుద్ధయంత్రం గుండెల్లోకి దించిన అస్త్రం అని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వ్యాఖ్యానించాడు. ఒక దేశం ఏ వనరుల మీద అయితే ఆధారపడుతుందో, ఆ వనరులకు అమ్మకాలు కొనుగోళ్లు నిషేధిస్తే, యుద్ధయంత్రమేమిటి, సమాజయంత్రమే గిలగిలలాడుతుంది. రష్యాకు చమురు పెద్ద వాణిజ్య వనరే కానీ, ఇంకా ఇతర ఆధారాలు కూడా ఆ దేశానికి ఉన్నాయి. రష్యా గోధుమ తదితర ఆహార ఎగుమతులు కూడా పెద్ద ఎత్తున చేస్తుంది. ఇక యుద్ధసామగ్రి సంగతి చెప్పనక్కరలేదు. చమురు తప్ప మరొకటి లేని దేశాలను ఆంక్షలు మరీ ఊపిరాడకుండా చేస్తాయి. మూడుదశాబ్దాల కిందట కువాయిట్ మీద దాడి చేసిందన్న కారణంతో, అమెరికా ఇరాక్ మీద మొదటి గల్ఫ్ యుద్ధం చేసింది. ఆ తరువాత అనేక ఆంక్షలు పెట్టింది. యుద్ధంలో జరిగిన మరణాలకు కొన్ని రెట్లు ఆంక్షల కారణంగా జరిగాయి. మందులు, పోషకాలు దొరకక పదిలక్షల మంది పిల్లలు మరణించారని నివేదికలు చెబుతాయి. ఆ సమయంలో, ఇరాక్ చమురును ఆహారపదార్థాల కోసం, మందుల కోసం అమ్ముకోవచ్చు అంటూ అమెరికా 'మహా మానవతాదృష్టితో' ఒక పథకాన్ని ప్రారంభించింది. అంతే కాదు, తన యుద్ధఖర్చులను రాబట్టుకోవడానికి చమురు అమ్మకాలను అనుమతించింది. ఆ కాలంలో భారతదేశం కూడా ఆ పథకాన్ని అవకాశం చేసుకుని ఇరాక్‌కు ఆహారాన్ని, మందులను సరఫరా చేసింది. అమెరికా పర్యవేక్షణలో జరిగే సరఫరాలకు తోడు, సద్దాం హుస్సేన్ అగ్రరాజ్యం కన్ను గప్పి, ఐక్యరాజ్యసమితి అధికారులకు, వివిధ దేశాల రాజకీయవాదులకు ప్రోత్సాహకాలు ఇచ్చి దేశంలోకి కొన్ని నిత్యావసరాలను రప్పించుకున్నారు. తరువాత కాలంలో విదేశాంగ మంత్రి అయిన నట్వర్ సింగ్ కూడా ఇరాక్‌కు అక్రమంగా మేలుచేశాడని, ఐక్యరాజ్యసమితిలో ఇరాక్ ప్రయోజనాల కోసం అందుకే మాట్లాడాడని వివాదం కూడా నడిచింది. లంచం ఇచ్చారో లేదో పుచ్చుకున్నారో లేదో కానీ, వర్ధమానదేశాల మధ్య ఉండే ఒక బంధం ఏదో పనిచేసిందని కూడా అనుకోవచ్చు. అమెరికా ఆంక్షలను ఏదో ఒక పద్ధతిలో అధిగమించడానికి, తద్వారా సొంత లాభం కూడా కొంత చూసుకోవడానికి భారతదేశం వెనుకాడదని అర్థం చేసుకోవడానికి ఇరాన్, ఇరాక్ రెండూ కూడా ఉదాహరణలే.

ఇప్పుడిక రష్యా. రష్యా నుంచి మనకు గ్యాస్ కావాలి. చమురూ కావాలి. ఉక్రెయిన్ నుంచి సన్‌ఫ్లవర్ ఆయిల్ కావాలి. ఇవన్నీ చిన్న విషయాలు. ప్రచ్ఛన్నయుద్ధం, భారత్%-- %సోవియట్ ఒప్పందాలూ ముగిసిపోయి మూడుదశాబ్దాలు గడచినా, భారతీయ ఆయుధాగారం ఇంకా సగానికి పైగా రష్యన్ ఉత్పత్తులతోనే నిండి ఉంది. వీటిలో తాజా కొనుగోళ్లు ఉన్నాయి. వాటి చెల్లింపులు దశలవారీగా సాగుతున్నాయి. అట్లాగే, ఉపయోగంలో ఉన్న ఆయుధసామగ్రికి నిరంతర నిర్వహణసేవలు కావాలి. వాటిని రష్యన్‌లే అందించాలి. ఇప్పుడు బైడెన్ దొరగారు ఆదేశించారని లేదా సందేశించారని, రష్యాతో ఆర్థిక లావాదేవీలు భారతదేశం విరమించుకోగలదా? ఉన్నట్టుండి, రష్యాతో రక్షణ సంబంధాలు తెంచుకుంటే, భారత్ నిరాయుధం కాదా? మరి ఖ్వాడ్ ఒప్పందం ద్వారా, చైనాను కట్టడి చేయాలనుకునే సంకల్పానికి అది విఘాతం కాదా? కాబట్టి, రక్షణ నిపుణులు, విశ్లేషకులు అందరూ, చాకచక్యంగా అమెరికా ఆంక్షలను తప్పించుకోవాలన్న సలహానే భారత్‌కు ఇస్తున్నారు. కానీ, దేశంలో ఉక్రెయిన్‌పై దాడి నేపథ్యంలో రష్యా వ్యతిరేక మనోభావాలు బలంగా ఉన్నాయని అంటున్నారు. ఒకప్పుడు, ఇరాక్‌కు ఆయుధసరఫరాలు అందించే అమెరికన్ విమానాలకు ఇంధనం నింపినందుకు భారతప్రభుత్వం దోషిగా నిలబడింది. కువాయిట్ మీద ఇరాక్ దాడిని దుస్సాహసం అంటూనే దాన్ని అర్థం చేసుకోగలిగిన ఔదార్యాన్ని నాడు మెజారిటీ రాజకీయవాదులు ప్రదర్శించారు. సుదీర్ఘకాలం భారత్ అనుసరించిన అంతర్జాతీయ విధానాల నేపథ్యం, అమెరికన్ సామ్రాజ్యవాద వ్యతిరేకత దేశ చింతనలో ఒక విలువగా ఉండడం అందుకు కారణమై ఉండవచ్చు. ఈ మూడు దశాబ్దాల కాలంలో మన దేశంలో విలువలు మారిపోయాయి. లోతైన వివేచన, చారిత్రక అవగాహన లోపించి, మీడియా ప్రభావంలోనూ, ఆధునిక జీవనశైలుల ప్రలోభంలోనూ ఉద్వేగాలు తమపై చేసే స్వారీలో కొట్టుకుపోతున్నారు. బాధిత దేశంగా ఉక్రెయిన్ మీద సానుభూతి చూపడం సరైన మానవీయ స్పందనే, సందేహం లేదు. కానీ, గతంలో జరిగిన దురాక్రమణల్లో మన స్పందనలు ఇట్లా ఉన్నాయా, ఇప్పుడు రష్యాను నిందించినట్టుగా ఎప్పుడైనా అమెరికాను మాట అనగలిగామా అని కూడా దేశంలోని అభిప్రాయకర్తలు తరచిచూసుకోవాలి. అన్నిటికంటె హాస్యాస్పదం, రష్యా వాదనను కూడా వినిపించేవారిని కమ్యూనిస్టులని ఆరోపించడం. రష్యాను ఏకపక్షంగా వ్యతిరేకిస్తున్నవారే కమ్యూనిజంపై తమ వ్యతిరేకతను ఇట్లా తీర్చుకుంటున్నారేమోననిపిస్తుంది. రష్యా, చైనా ఫక్తు పెట్టుబడిదారీ దేశాలు. చరిత్రను తనకు అనుగుణంగా వ్యాఖ్యానించుకుని తిరిగి రష్యన్ సామ్రాజ్యాన్ని నిర్మించే ప్రయత్నం చేస్తున్నాడు పుతిన్. నాటో వచ్చి పక్కలో డేరా వేస్తే ఊరుకుంటాడా మరి!

మధ్య వైష్ణవుడికి నామాలెక్కువ అని, గతంలో సోవియట్ కూటమిలో ఉండి, తరవాత నాటోలో చేరిన పోలండ్, తన దగ్గర ఉన్న మిగ్ 29 యుద్ధ విమానాలను ఉక్రెయిన్‌కు ఇవ్వనా అని అమెరికాను అడిగింది. వద్దు, వద్దు తొందరపడకు,-- అంటూ అమెరికా వారించింది. ఒకసారి మూడో దేశం సాయం అందించిందంటే, అది కూడా యుద్ధంలో దిగినట్టేనని రష్యా భావిస్తుందని అమెరికాకు తెలుసు. అది ఆచితూచి అడుగు కాదు, అణుయుద్ధ భయం. జెలెన్ స్కీ 'నాటో' ఆలోచన విరమించుకుంటే, కథ వెంటనే సుఖాంతం. లేకపోతే, చమురు పీపా 300 కావడం ఖాయం, తటస్థతతో సంపాదించుకున్న పలుకుబడితో మనకు రష్యా చవుక చమురు వస్తే తప్పు!

## సీతా రాముల కళ్యాణ మహోత్సవం





పామర్రు,ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్10: సీతా రాముల కళ్యాణ మహోత్సవం సందర్భంగా పమిడిముక్కల మండలం కృష్ణాపురం గ్రామం ముసల నాయకునిపాలెం లొ శ్రీ కోదండ రామాలయన్ని దోవారి పవిత్ర దర్శించుకున్నారు, కళ్యాణ మహోత్సవం సందర్భంగా 15000 రూపాయలు చందాగా ఊరి గ్రామస్తులకు అందచేశారు, అదే విధంగా గ్రామంలో వున్న సమస్యలను అడిగి తెలుసు కున్నారు ఈ కార్యక్రమంలో రాజ్యలక్ష్మి అంబటి కృష్ణాజిల్లాసంయుక్త కార్యదర్శి మరియు జనసైనికులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పమిడిముక్కల మండలం వేల్పూరు గ్రామంలో జరిగిన శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న పామర్రు నియోజకవర్గం టీడీపీ ఇన్ ఛార్జ్ వర్ల కుమార్ రాజా, ఈ కార్యక్రమంలో,వేల్పూరు సర్పంచ్,గ్రామ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



**నూతన మంత్రి వర్గ విస్తరణలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన మంత్రివర్యులు గా నియమితులైన మాకు అత్యంత సన్నిహితులు, ఆప్తులు గౌరవనీయులు శ్రీ మెరుగు నాగార్జున మంత్రి పదవి దక్కడం మాకెంతో సంతోషంగా ఉంది, వారికి నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను....**

## కేసరపల్లి గ్రామంలో భక్తి శ్రద్దలతో మ్రాని కొమ్మల ఆదివారం



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్ 10:గన్నవరం మండలం కేసరపల్లి పునీత అంతోని వారి పార్కు నుండి భక్తులు అందరూ మ్రాని కొమ్మలు పట్టుకొని రోడ్డు మార్గాన ఆర్.సి.యం చర్చ్ వరకు ఊరేగింపుగా సాగింది అనంతరం కేసరపల్లి విచారణ గురువులు రెవ.ఫాదర్ పి.కె.జోసఫ్ గారు దివ్య బలి పూజ ను సమర్పించారు. ఈ పూజలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్ 10:శ్రీ సీతారాముల కళ్యాణం పండుగ రోజున గన్నవరం మండలంలోని కొన్ని గ్రామాలలో జరుగుతున్న శ్రీ సీతారాముల కళ్యాణం పూజలలో గన్నవరం మండల జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి గారు పాల్గొన్నారు. అక్కడ పూజలో పాల్గొన్న ప్రజలకూ రాములవారి కి ఎన్ని సమస్యలు చుట్టుముట్టిన కష్టాలు వచ్చినా కూడా ధర్మాన్ని తప్పలేదు పైగా శతృవులను క్షమించి వదిలి పెట్టిన ఉదార మనస్తత్వము ఆయనది ఆయన ధర్మాన్ని అనుసరించిన మార్గమే ధర్మంగా మారింది అని అన్నారు అమార్గంలోనే మనమందరం నడుచుకోవాలని చూసించారు. ఈ పూజలో గన్నవరం మండల వైస్ ఎంపీపీ శివనాగ రాజ కుమారి కేశరపల్లి గ్రామ సర్పంచ్ చేబ్రోలు మౌనిక వర్డ్ నెంబరులు చప్పిడి హనుమంతరావు రత్నమాల గన్నవరం లోని సగార్ల పేటలో జరిగిన పూజలో గన్నవరం వర్డ్ నెంబరు తాడి శెట్టి మాధవి మరియు రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి



గుంటూరు.ఏప్రిల్ 10(ప్రజాపాలన ప్రతినిధి) :పేద ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు వెల్లడించారు. వైద్య భారం మోయలేని నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి భరోసాగా నిలుస్తోందని ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు పేర్కొన్నారు. ఎంపీ తరుపున మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆదివారం గుంటూరులోని, జేకేసీ కాలేజీ రోడ్డులో గల పార్టీ కార్యాలయం నందు లబ్ధిదారులందరికీ ఎంపీ స్వయంగా అందజేశారు. ఎంపీ తరుపున మొత్తం 69మందికి గాను రూ. 36,98,500విలువ చేసే చెక్కులు మంజూరయ్యాయి. వీటిలో అత్యధికంగా సత్తెనపల్లి నియోజకవర్గానికి చెందిన కొండవీటి కోటేశ్వరరావుకు రూ. 3లక్షలు మంజూరయ్యాయి, ఇలాగే లబ్ధిదారులకు ఎక్కువ మొత్తంలో నిధులు మంజూరయ్యేందుకు ఎంపీ కృషి చేశారు. అలాగే బాధితులతో మాట్లాడుతూ వారి ప్రస్తుత ఆరోగ్య స్థితిగతులు, యోగక్షేమాలను ఎంపీ అడిగి తెలుసుకున్నారు. పార్లమెంట్ పర్యిధిలోని 7నియోజకవర్గాల ప్రజలకు ఎప్పుడూ అండగా ఉంటామని తెలిపారు.

## కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణ మహోత్సవం



పొన్నూరు ఏప్రిల్ 10(ప్రజా పాలన ప్రతినిధి) :పొన్నూరు నియోజకవర్గ పరిధిలోని వివిధ దేవాలయాల్లో శ్రీరామనవమి పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. పొన్నూరు పట్టణంలో శ్రీ రామ నవమి కళ్యాణ మహోత్సవాన్ని పుణ్య దంపతులు అర్చకుల మంత్రోచ్ఛారణతో సీతా రాముల వారికి తలంబ్రాలు అందజేసి కళ్యాణం నిర్వహించారు. పట్టణంలోని వివిధ వ్యాపార సంస్థల వారు ప్రధాన కూడళ్ళలో పెద్ద పెద్ద షామియానాలు వేసి మండపాలు అలంకరించి సీతారాముల వారికి కళ్యాణ మహోత్సవం జరిపించారు. అనంతరం భక్తులకు వడపప్పు, పానకం పంపిణీ చేశారు. సీతారాముల కళ్యాణ మహోత్సవానికి పట్టణ ప్రాంతంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర పై వ్యాసరచన పోటీలు



పొన్నూరు ఏప్రిల్ 10(ప్రజా పాలన ప్రతినిధి) :ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్131వ జయంతిని పురస్కరించుకుని ఆదివారం నిడుబ్రోలు మునిసిపల్ హై స్కూల్ నందు అంబేద్కర్ జీవిత చరిత్ర పై వ్యాసరచన పోటీలు జరిగాయి. ఈ వ్యాసరచన పోటీలలో గెలుపొందినవిజేతలకు బహుమతులు ఏప్రిల్ 14 పొన్నూరు అంబేద్కర్ సెంటర్లో జరగనున్న అంబేద్కర్ జయంతి సభలో బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు పరంజ్యోతి చేతులమీదుగాప్రధానం చేయబడునని నిర్వాహకులు తెలిపారు. ఈ వ్యాస రచన కార్యక్రమంలో యాతాటి కిషోర్, పొన్నూరు నియోజకవర్గ బిఎస్పీ ఇంచార్జ్ చుక్కా కిషోర్ లు పాల్గొనగా వ్యాసరచన పోటీ పరిశీలకులుగాఎద్దు రత్నరాజు, %ం౯%. నాయిమ్ బాష వ్యవహరించారు.

## ఘనంగా మట్టల ఆదివారం



పొన్నూరు ఏప్రిల్ 10(ప్రజా పాలన ప్రతినిధి) : పొన్నూరు పట్టణ, మండల పరిధిలో వివిధ క్రైస్తవ దేవాలయాల్లో మట్టల ఆదివారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు, స్త్రీలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని ఈత మట్టలకు వివిధ రకాలైన పుష్పాలను అలంకరించి భక్తిశ్రద్ధలతో క్రీస్తు రాజుకి జై మృత్యుంజయుడుకు జై అని ఉత్సాహంగా పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. పాత పొన్నూరు టౌన్ లూథరన్ చర్చి పాస్టర్ కనపర్తి ఆశీర్వాదం ఆధ్వర్యంలో మట్టల ఆదివారం ఘనంగా నిర్వహించారు. మట్టల ఆదివారం ఉద్దేశించి పాస్టర్ కనపర్తి ఆశీర్వాదం మాట్లాడుతూ ఏసుక్రీస్తును ఎరుషలేము లో ఖర్జూరపు మట్టలు, ఈత మట్టల తో ఆనాటి ప్రజలు ఊరేగించి వారాంతరం ఆయన్ను సిలువ వేయగా పునరుద్ధాను డై మూడవరోజు లేచాడని ప్రసంగించారు. క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో జరుపుకునే మట్టల ఆదివారం ప్రత్యేకతను వివరించారు. స్త్రీల సమాజం, యూత్ సభ్యులు, చిన్నారులు పాల్గొన్నారు.

## పొన్నూరులో హోమియో డే వేడుకలు



పొన్నూరు ఏప్రిల్10( ప్రజా పాలన ప్రతినిధి) :లైన్స్ క్లబ్ ఆఫ్ పొన్నూరు స్వర్ణపురి మహిళా సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం వరల్డ్ హోమియో డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మాట్లాడుతూ హోమియోపతి పితామహుడు క్రిస్టియన్ ఫ్రెడ్రిక్ శామ్యూల్ హనీమూన్ జయంతి జరుపుకోవడం సంతోషమని సభ్యులు అన్నారు. ఇంగ్లీష్ మందులు రాకమునుపు సాంప్రదాయ మందులను వాడిన హనీమూన్ అందరికీ ఆదర్శనీయమని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మి కుమారి చేతుల మీదగా హోమియో మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ రంగవల్లి, సెక్రటరీ ఉమా కుమారి ,ట్రెజరీ ఎన్వీ పద్మావతి, కృష్ణకుమారి శబల దేవి, అనసూయదేవి, శేషు కుమారి, మాధవి, రజిని, ఇందీరా, పద్మశ్రీ శేషు తదితరులు పాల్గొన్నారు.

## పొన్నూరులో దొంగలు



పొన్నూరు ఏప్రిల్ 10(ప్రజా పాలన ప్రతినిధి) :పొన్నూరు పట్టణం ప్రధాన కూడలి అంబేద్కర్ సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఈనెల 14వ తారీఖున అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని రంగులు వేస్తున్న క్రమంలో కూలీలు 1:00 సమయంలో భోజన విరామం తీసుకున్నారు. రంగుల సామాగ్రి అంబేద్కర్ కూడలిలో పెట్టి వెళ్లారు. దీన్ని గమనించిన దొంగలు అంబేద్కర్ విగ్రహానికి వేసే రంగులను గుట్టుచప్పుడు కాకుండా దొంగిలించడం జరిగింది. ఈ విషయాన్ని గమనించిన అంబేద్కర్ విగ్రహ నిర్వాహకులు సోషల్ మీడియాలో తమ గోడు వెళ్లబోసుకున్నారు.. పట్టపగలు అంబేద్కర్ సెంటర్లో రంగులు దొంగిలించటం ఆశ్చర్య మని వాళ్లు అన్నారు. పట్టణ ప్రాంతంలో లో 25 సిసి కెమెరాలు నిత్యం పనిచేస్తున్నాయని వాటి ద్వారా అంబేద్కర్ విగ్రహానికి వేసే పెయింట్ దొంగిలించిన వారిని వెంటనే అదుపులోకి తీసుకొని విచారించలని అంబేద్కర్ కమిటీ సభ్యులు కోరారు.

## నంబూరులో సీతారామ కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే కిలారి



పొన్నూరు ఏప్రిల్ 10(ప్రజా పాలన ప్రతినిధి) : మండలం నంబూరు గ్రామం లో ని జయభారత్ రెడ్డి నగర్ లో ఉన్న సీతారామ మందిరం లో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే కిలారి రోశయ్య పాల్గొన్నారు ఆయన సీతారాముల వారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులతో , పిల్లలతో సరదాగాధ కాసేపు గడిపిన వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు.

## శ్రీ సీతా రామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి



నరసరావుపేట.ఏప్రిల్ 10(ప్రజాపాలన ప్రతినిధి) :శ్రీ రామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని నరసరావుపేట పట్టణంలోని సత్తెనపల్లి రోడ్ లో కోలువై ఉన్న శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి ఆలయాన్ని శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి దర్శించుకున్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వేముల శంకర నారాయణ దంపతుల చేతుల మీదుగా నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కంజుల రామకోటిరెడ్డి , వంగా వేణుగోపాల రెడ్డి, మిట్టపల్లి రమేష్ , వేముల శివ , సానికొమ్ము కోటిరెడ్డి , హోలీవుడ్ రఘు , పూనూరి కోటిరెడ్డి , ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి ప్రత్యేక పూజల్లో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



కంచికచర్ల ఏప్రిల్ 10ప్రజాపాలన ప్రతినిధి:శ్రీ రామన వమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం నా డు మధ్యాహ్నం కంచికచర్ల పట్టణం పెద్దబజార్ నం దు ఆర్యవైశ్య సంఘ ఆధ్వర్యంలో వాసవి కన్యకా పర మేశ్వరి కళ్యాణమండపం మరియు మున్నలూరు గ్రా మములో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ పం దిళ్లను మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య స్థానిక తెదేపా నేతలతో కలిసి సందర్శించి ప్ర త్యేక పూజలను నిర్వహించిన అనంతరం అన్నదాన కార్య క్రమంలో పాల్గొని అన్నప్రసాదాలను స్వీకరించారు.

## శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలు



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్ 10: అపర భద్రాద్రిగా పేరుగాంచిన గుడివాడ మండలం మోటూరు గ్రామంలోని శ్రీ కోదండ రామాలయంలో శ్రీరామ నవమి పర్వదిన వేడుకల్లో భాగంగా, శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలు వేద పండితులు చలమచర్ల మురళీ కృష్ణమాచార్యులు పర్యవేక్షణలో శాస్త్రోక్తంగా జరిగాయి. వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, గుడివాడ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, మండల ప్రముఖులు ఉత్సవాల్లో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దేవాలయంలో జరిగిన సీతారాముల కళ్యాణ మహోత్సవాల్లో పాల్గొన్న వేలాది మంది భక్తులకు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో అఖండ అన్నసమారాధన నిర్వహించారు.........

## శ్రీరామనవమి వేడుకలు



పామర్రు,ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్ 10:శ్రీరామనవమి సందర్భంగా, ఉంద్రపూడి అభయ ఆంజనేయ స్వామి దేవాలయం యందు ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని అనంతరం ఏర్పాటు చేసినటువంటి అన్నసమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించిన పామర్రు గ్రామ సర్పంచ్ కేతావత్ కస్తూరి,ఆంజనేయ స్వామి వారి దేవస్థానం చైర్మన్ మట్టా పూర్ణచంద్ర రావు , టెంపుల్ ఈవో,ట్రస్ట్ బోర్డ్ సభ్యులు, డైరెక్టర్లు మరియు పాలకవర్గ సభ్యులు...

## బైకును ఢీకొన్న టిప్పర్... వ్యక్తి మృతి



పొన్నూరు ఏప్రిల్ 10(ప్రజా పాలన ప్రతినిధి) : పొన్నూరు మండలం చింతలపూడి గ్రామం జి బి సి రోడ్డు పై అతివేగంగా వస్తున్న టిప్పర్ ద్విచక్ర వాహన దారుడు శ్రీనును ( 26) ఢీ కొనగా ఘటనా స్థలంలోనే శ్రీను మృతిచెందాడు.సమాచారం అందుకున్న రూరల్ పోలీసులు ఘటనా స్థలానికి వచ్చి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మేరుగ నాగార్జునకు మంత్రి పదవి ఇచ్చినందుకు పొన్నూరులో సంబరాలు



పొన్నూరు ఏప్రిల్10 (ప్రజా పాలన ప్రతినిధి) :వేమూరు ఎమ్మెల్యే మేరుగ నాగార్జున కు వైయస్సార్ సిపి పార్టీ అధ్యక్షుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మంత్రివర్గంలో చోటు కల్పించినందుకు పొన్నూరు ప్రాంతం ముస్లిం మైనార్టీ నాయకుడు షేక్. నాజర్, పార్టీ సీనియర్ నాయకుడు నన్నపనేని అంకినీడుచౌదరి ఆ పార్టీ నాయకులతో పొన్నూరు అంబేద్కర్ సెంటర్లో సంబరాలు చేసి బాణాసంచా పెద్ద ఎత్తున కాల్చారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జిందాబాద్ మేరుగ నాగార్జున జిందాబాద్ అంటూ నినాదాలు చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం మేరుగ నాగార్జున కలిసేందుకు వేమూరు ప్రాంతానికి పొన్నూరు వైసిపి నాయకులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు.

## సుండేస్కూల్ పిల్లలచే ఘనంగా మట్టల ఆదివారం ర్యాలీ



గోకవరం ప్రజాపాలన విలేఖరి ఏప్రియల్ 10 గోకవరం మండలం రంపాయర్రం పాలెం సెయింట్ పిటర్స్ లూథరన్ చర్చ్ సండేస్కూల్ పిల్లలు, సండే స్కూల్ టీచర్స్ నిర్వహించిన మట్టలాదివారం విజయ వంతంగా జరిగింది.సండే స్కూల్ పిల్లలు క్రీస్తుకు జయనాధాలు పలుకుతూ దావీదు కుమారునికి జయము, ప్రభువు పేరట వచ్చువాడు స్తుతింపబడును గాక, హొసన్నా హల్లెలూయా అని కే కలు వేస్తూ,మట్టలు చేతపట్టుకుని ఊరంతా ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రంపాయర్రంపాలెం పేరిష్ గురు మండల అధ్యక్షులు రెవ.విజయకుమార్, పేరిష్ డెలిగేట్ గంధం బాబురావు ,సి.ఆర్.డేవిడ్రాజు పి.సి.సి.మెంబెర్స్ సత్యానందం, కామరాజు, సండే స్కూల్ టీచర్స్ కుమ్మరి అనూష, అరుగొల్లి మౌనిక ,గెడ్డం సౌషి, క్యాట్ లీ మరియు యూత్ వారు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ రామనవమి ఉత్సవములు



కారంపూడి...ఏప్రిల్10...ప్రజాపాలన... ప్రతినిధి :మండలంలోని పలు గ్రామాలలో సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు మండపాలలో అత్యంత శోభాయమానంగా అలంకరించిన వేదికపై ఆసీనులైన సీతారాములకు వేద పండితులు శాస్త్రోక్తంగా కల్యాణ మహొత్సవాన్ని జరిపించారు పూజ దంపతులు పాల్గొని స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. ఈ కళ్యాణం తిలకించేందుకు ప్రజలు అధిక సంఖ్యలో పందిర్లు వద్ద పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారి తలంబ్రాలు ప్రతి ఒక్క భక్తులు అందజేసి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## భక్తి శ్రద్ధలతో శ్రీరామనవమి వేడుకలు



గోకవరం ప్రజాపాలన విలేఖరి ఏప్రియల్10 : ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గోకవరం లో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఉన్న సీతా రాముల వారి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. అర్చకులు కిట్టు శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రాలతో కళ్యాణం నిర్వహించి అనంతరం స్వామి వాళ్లకు తలంబ్రాలు వేశారు . అనంతరం భక్తులకు పులిహోర పానకాల ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు . భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు

# కారంపూడిలో ఎమ్మెల్యే పిఆర్కే కు మద్దతుగా వైసీపీ నాయకుల ధర్నా



కారంపూడి..ఏప్రిల్10...ప్రజాపాలన... ప్రతినిధి.:మంత్రివర్గంలో మాచర్ల ఎమ్మెల్యేకు స్థానం కల్పించాలని కోరుతూ వైఎస్ఆర్ సీపీ నాయకులు కారంపూడి బస్ స్టాండ్ సెంటర్ లోని నాగులేరు బ్రిడ్జి పై ధర్నా రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. వైసీపీ నాయకుడు మేకల. శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. వైఎస్ఆర్ సీపీ నాయకులు నాగులేరు బ్రిడ్జి పై బైటయించి సీనియర్ ఎమ్మెల్యే పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి కి క్యాబినెట్ లో అవకాశం కల్పించాలని నినాదాలు చేస్తూ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మేకల. శ్రీనివాసరెడ్డి, వైఎస్ఆర్ సీపీ మండల అధ్యక్షులు కొంగర. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మొదటి నుంచి అండగా ఉన్న ఎమ్మెల్యే పిఆర్కే కు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి క్యాబినెట్ లో చోటు కల్పించకపోవటం బాధాకరం అని పల్నాడు జిల్లాలో సీనియర్ ఎమ్మెల్యేకు చోటు కల్పించకపోవటం ఏమిటీ అని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎమ్మెల్యేకు క్యాబినెట్ లో స్థానం దక్కకపోతే కారంపూడి మండలనికి సంబంధించిన పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ముకుమ్మడిగా రాజీనామా చేసేందుకు సిద్ధం అవుతున్నామని వారు అన్నారు. మాచర్ల చరిత్రలో నాలుగు సార్లు గెలిచిన ఏకైక ఎమ్మెల్యే పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి అని కష్టకాలంలో వైఎస్ఆర్ సీపీకి అండగా ఉన్న పిఆర్కే కు మంత్రివర్గంలో చోటు కల్పించకపోవటం పల్నాడు ప్రజలను అవమానించాటమేనని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు, మండలపరిషత్ ఉపాధ్యక్షులు గుండెబోయిన. అమృతలక్ష్మి, వేపాకంపల్లి. శ్రీనివాసరావు, మాజీ జడ్పీటీసీ వలప.బాలస్వామి, రేషన్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మామిడి. శేఖర్, కొదమగుండ్ల సర్పంచ్ మేకపోతు. శ్రీనివాసరెడ్డి, విరారెడ్డి, కొదమగుండ్ల మాజీ సర్పంచ్ అల్లు. వెంకటేశ్వరరెడ్డి, పేటసన్నేగండ్ల సర్పంచ్ ఉన్నం. సాహితి ప్రియా, వైసీపీ నాయకులు ఉన్నం. గిరి, ఎంపిటీసీ గాడిపత్రి. పూర్ణయ్య, చింతపల్లి సురే. శ్రీనివాసరావు, అమరయ్య, వేపకంపల్లి బోల్నెడి. అమర్, కారంపూడి టౌన్ రేషన్ డీలర్స్ అధ్యక్షులు బత్తుల.రాజు, గుండెబోయిన. శివ, రేషన్ డీలర్లు, సర్పంచ్ లు, ఎంపిటీసీలు పాల్గొన్నారు.

## చీరాలలో వ్యవసాయం లాభసాటిగా ఉండాలనేదే ఎమ్మెల్యే ధ్యేయం - ఆర్ బి కే చైర్మన్ కావూరి రమణారెడ్డి



చీరాల, ఏప్రియల్ 10, ప్రజాపాలన : చీరాలలో వ్యవసాయం లాభసాటిగా ఉండాలనేదే ధ్యేయంగా,తద్వారా రైతులందరూ సంతోషంగా ఉంటారనే లక్ష్యంతో, చీరాలఎమ్మెల్యే కరణంబలరామకృష్ణమూర్తి, ఆయనతనయుడు వైసిపి యువనేత కరణం వెంకటేష్ లు కృషి చేస్తున్నారని ,ఆర్.బి.కే చైర్మన్ కావూరి.రమణారెడ్డి అన్నారు.చీరాల మండలంలోని షాధిఖానాలో వ్యవసాయసలహామండలి సమావేశం జరిగింది. వ్యవసా య సలహామండలి చైర్మన్ కావూరిరమణారెడ్డి,మండలవ్యవసాయఅధికారిణి సుమతి పాల్గొని, పలు తీర్మానాలు చేసారు.రైతులకు రబీ ధాన్యం కొనుగోలు, సిహెచ్ సి గ్రూపులకు ట్రాక్టర్లు, కౌలు రైతు కార్డు, అజెండాలో చేర్చి తీర్మానం చేశారు. రైతులు తెలిపిన సమస్యలను, ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైసిపి యువనేత వెంకటేష్‌బాబు ల దృష్టికి తీసుకెళ్లి, సత్వరమే పరిష్కరించేందుకు కృషిచేస్తామని భరోసా కల్పిం చారు.కార్యక్రమంలో బోర్డుసభ్యులు బుర్ల చిన్నవెంకటేశ్వర్లు, గండూరీ వెంకట్రావు, నల్లబోతు రేఖ,గవిని యానాదిరావు పాల్గొన్నారు.

# టిడిపి బీసీసెల్ రాష్ట్ర కమిటీలో 7గురికి అవకాశం

**తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి**
**రాష్ట్ర అధికారప్రతినిధిగా గుంజి వెంకట్రావు, రాష్ట్ర కార్యదర్శి గా నాసిక వీరభద్రయ్య**



పర్చూరు, ఏప్రియల్ 10, ప్రజాపాలన : తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర కమిటీలో బాపట్ల పార్లమెంట్ నుంచి ఏడుగురికి చోటు లభిం చిందని తెలుగుదేశంపార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు,ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు.బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బాపట్లకు చెందిన గోలపాల శ్రీనివాసరావు, రేపల్లెకు చెందిన దివి రాంబాబు, అధికార ప్రతినిధి గా పర్చూరుకు చెందిన గుంజి.వెంకట్రావు,ఆర్గనైజింగ్ కార్యదర్శిగా వేమూరుకు చెందిన రాయన ప్రసాద్‌రావు, అద్దంకికి చెందిన మన్నెం ఏడు కొండలు, సంతనూతలపాడుకు చెందిన కనకంపాటి బుజ్జి బాబు, రాష్ట్ర కార్యదర్శిగా చీరాలకు చెందిన నాసిక వీరభద్రయ్యలను నియమించినట్లు తెలిపారు.

– ఎమ్మెల్యే ఏలూరుకి త్రిసభ్య కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపిన వీరభద్రయ్య

సర్పంచ్ గాను, జడ్పిటిసి గాను, పలు పదవులు నిర్వహించి పార్టీ బలోపేతానికి చేసిన కృషిని గుర్తించి, రాష్ట్ర కార్యదర్శిగా నియమించినందుకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, సలగలరాజశేఖర్, కౌత వరపు జనార్ధన్, డేటా నాగేశ్వరరావు, అక్కయ్య చౌదరి, కర్ణ శ్రీనివాసరావులకు నాసిక వీరభద్రయ్య, కృతజ్ఞతలు తెలిపారు పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు.

## టెక్ మహీంద్రాకు 26గురు సెయింట్ ఆన్స్ విద్యార్థులు ఎంపిక



చీరాల, ఏప్రియల్ 10, ప్రజాపాలన : చీరాల సెయింట్ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి విద్యార్థులు 26మంది,టెక్ మహీంద్రా కంపెనికు ఎంపికైనట్లు, కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, మరియు కరస్పాండెంట్ యస్, లక్ష్మణరావు సంయుక్తముగా తెలియజేశారు. ఇటీవల టెక్ మహీంద్రా కంపెని వారు నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో, కళాశాలలో బి.టెక్ ఆఖరి సం. చదువుతున్న 26 గురు విద్యార్థులు ఎంపికయ్యారని, కళాశాల ప్రిన్సిపాల్ డా. మొయిద వేణుగోపాలరావు తెలిపారు. సి.యస్. ఇ విభాగము నుండి 13 మంది, ఇ.సి.ఇ విభాగము నుండి 11మంది, యం.సి.ఎ నుండి ఇద్దరు ఎంపికయ్యారని తెలిపారు. ఈ ప్రాంగణ ఎంపికలలో ఎంపికైన విద్యార్థులకు సం.నకు రు. 3.6 లక్షల వేతనము మరియు ఇతర సౌకర్యాలు కలుగ జేస్తారని, కళాశాల ప్రాంగణ ఎంపికల అధికారి నూతల పాటి పూర్ణ చంద్రరావు తెలిపారు. టెక్ మహీంద్రా కంపెని ఆఫ్ క్యాంపస్ ఎంపికలలో, ఎంపికైన విద్యార్థులకు, సి.యస్.ఇ విభాగాధిపతి డా.పి. హరిణి, ఇ.సి.ఇ.విభాగాధిపతి డా.కె.జగదీశ్ బాబు, యం.సిఎ విభాగాధిపతి డా.సి. హరికిషన్ మరియు వివిధ విభాగాధిపతులు, మరియు అధ్యాప కులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్ధిని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## దళిత కుటుంబాలు హాజరై స్వర్గీయ కె.జీ.సత్యమూర్తి స్మారక సభను జయప్రదం చేయాలి



చీరాల, ఏప్రియల్ 10, ప్రజాపాలన : చీరాల అంబేద్కర్ భవన్ లో పీపుల్స్ వార్ వ్యస్థాపకులు స్వర్గీయ కె.జీ.సత్యమూర్తి అలియాస్ శివసాగర్ పదవ స్మారక సభ సందర్భంగా దళితనేత నీలం నాగేంద్రం గోడపత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దళితుల అభ్యున్నతి కోసం పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి ఆయన.కొండపల్లి సీతారామయ్య తో కలిసి అనేక ఉద్యమాలు చేశారు.అనం తరం పీపు ల్స్ వార్ లో నుండి బయటకు వచ్చి దళితుల అభ్యున్నతికి కుటుంబానికి దూరంగా ఉంటూ పోరాటాలు చేశారు.ఈ నేపథ్యంలో ఆయన కుమా రుడు లారీ డ్రైవర్ గా జీవనం సాగిస్తూ కుటుంబాన్ని పోషిస్తూ ఉన్నతస్థితిలో నిలిపారు.కె.జీ.సత్యమూర్తి విప్లవకారుడే కాక గొప్ప రచయిత.ఆ మహానుభావుని కుటుంబానికి ఎన్‌టీఆర్ కళాక్షేత్రం ఒంగోలులో ఈనెల17న,పదవ స్మారక సభ నిర్వహిస్తున్నాము.కొంత ఆర్థిక సహాయం అందించడానికి పూనుకున్నాం ఈ సభకు ఆయన అభిమానులు దళిత కుటుంబాలు హాజరై సభను జయప్రదం చేయాలని పిలుపిచ్చారు.కార్యక్రమంలో బలహీనవర్గాలనాయకులు గోశాలఆశీర్వాదం, కమలాకర్,శామ్యూల్, కనపర్తి బజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామచంద్రుని ఆశీస్సులు ప్రజలపై ఉండాలి: తెదేపా నేత కొవ్వలి



నరసాపురం, ఏప్రిల్ 10 (ప్రజాపాలన ప్రతినిధి) :శ్రీరామనవమి పండుగ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, తెదేపా యువనేత, ఎన్ఆర్ఐ కొవ్వలి రామ్మోహన్ నాయుడులు ఆదివారం పట్టణంలోని పలు ఆలయాలను సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి ఆయా ఆలయ కమిటీ కార్యవర్గ సభ్యులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామివార్ల తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా కొవ్వలి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ ఆ శ్రీరామచంద్రుని కరుణాకటాక్షాలు నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని వైసిపి ప్రభుత్వ రాక్షస పాలన నుండి ప్రజలకు విముక్తి కల్పించాలని తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేసేందుకు రాష్ట్ర ప్రజలకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు తగినశక్తిని ప్రసాదించాలని స్వామివార్లను మొక్కుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వారివెంట తెదేపా నేతలు కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, బర్రె మురళి, గుగ్గిలపు సూర్యనారాయణ, మల్లాడి మూర్తి, జక్కం కాశీ, భోగి రెడ్డి ముత్యం, కోరాడ పాపా రావు తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ కోతలకు నిరసనగా, విసన కర్రలు పంపిణీ



పర్చూరు, ఏప్రియల్ 10, ప్రజాపాలన : గన్నవరం గ్రామంలో కరెంట్ కోతలు, కరెంట్ చార్జెస్ పెంపునకు నిరసనగా, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే సాంబశివరావు ఆదేశాల మేరకు, రంగయ్య చౌదరి ఆధ్వర్యంలో, గన్నవరం గ్రామ తెలుగు యువత, గ్రామస్తులకు,విసన కర్రలు పంపిణీ చేశారు.

## సముద్రం యొక్క ఉనికి బాగుండాలంటే ఆలీవ్ రెడ్లీ సముద్ర తాబేళ్ల ఆవశ్యకత ఉంది: డాక్టర్ బూదాటి విజయసారది



వేటపాలెం, ఏప్రియల్ 10, ప్రజాపాలన : సముద్రం యొక్క ఉనికి బాగుండాలంటే, ఆలీవ్ రెడ్లీ సముద్ర తాబేళ్ల మనుగడ మనం కాపాడాలని, సముద్ర తాబేళ్ల ఆవశ్యకత ఉందని, డాక్టర్ బూదాటి విజయసారది అన్నారు.వేటపాలెం మండలం రామాపురం సముద్రతీర ప్రాంతంలో గిద్దలూరు డివిజన్ ఒంగోలు రేంజ్ ఏపీ ఫారెస్ట్ డిపార్ట్మెంట్, ట్రీ ఫౌండేషన్ – ఇండియాల సంయుక్త ఆధ్వర్యంలో, ఏర్పాటు చేసిన సముద్ర తాబేళ్ల సంరక్షణా కేంద్రం నుండి 90 ఆలీవ్ రెడ్లీ సముద్ర తాబేళ్ల పిల్లలను, సురక్షితంగా సముద్రంలోకి వదిలే కార్యక్రమంలో, ముఖ్యఅతిథిగా డాక్టర్ బూదాటి విజయసారదిపాల్గొన్నారు. ట్రీ ఫౌండేషన్ జిల్లా సమన్వయకర్త శవనం చంద్రారెడ్డి ఆధ్వర్యంలో, ముఖ్య అతిధి డాక్టర్ బూదాటి విజయసారది చేతుల మీదగా, సముద్రంలోకి సముద్ర తాబేలు వదిలేశారు.కార్యక్రమంలో ట్రీ ఫౌండేషన్ జిల్లా సమన్వయకర్త శవనం చంద్రారెడ్డి, సముద్ర తాబేళు సంరక్షకులు లక్ష్మయ్య, సుబ్బారావు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇన్నో మైండ్స్‌కు 6 గురు సెయింట్ ఆన్స్ విద్యార్థులు ఎంపిక



చీరాల, ఏప్రియల్ 10, ప్రజాపాలన : చీరాల సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, 6 గురు విద్యార్థులు ఇన్నో మైండ్స్ కు, ఎంపికైనట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు,కరస్పాండెంట్ యస్.లక్ష్మణరావు తెలియజేశారు.ఇటీవల ఇన్నో మైండ్స్ కంపెని వారు నిర్వహించిన ప్రాంగణ ఎంపి కలలో కళాశాలలో బి.టెక్ ఆఖరి సం.చదువుతున్న 6 గురు విద్యార్థులు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డా.మొయిద వేణు గోపాలరావు తెలిపారు. సి.యస్.ఇ.విభాగము నుండి ముగ్గురు, ఇ.సి.ఇ విభాగము నుండి ముగ్గురు, ఎంపికయ్యారని తెలిపారు.ఎంపికైన విద్యార్థులకు సం.నకు రు.4,0 లక్షల వేతనము మరియు ఇతర సౌకర్యాలు కలుగ జేస్తారని,కళాశాల ప్రాంగణ ఎంపికల అధికారి నూతలపాటి పూర్ణచంద్ర రావు తెలిపారు.ఇన్నో మైండ్స్ కంపెని వారి క్యాంపస్ ఎంపికలలో ఎంపికైన విద్యార్థులకు సి.యస్, ఇ విభాగాధిపతి డా.పి.హరిణి, ఇ.సి.ఇ విభాగాధిపతి డా.కె. జగదీశ్ బాబు, యం.సిఎ విభాగాధిపతి డా.సి. హరికిషన్,వివిధ విభాగాధిపతులు, మరియు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## కలకోట కల్వరి టెంపుల్ వారి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



బోనకల్, ఏప్రిల్ 10 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని కలకోట కల్వరి టెంపుల్ పాస్టర్ యేసుబాబు ఆధ్వర్యంలో చలివేంద్రం కలకోట బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేశారు .ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ పెరుమాళ్ళపల్లిప ఇందిరా ప్రియదర్శిని, సుంకర ప్రియదర్శిని సేవకురాలు పాల్గొని చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇందిరా ప్రియదర్శిని మాట్లాడుతూ యేసు క్రీస్తు లోక రక్షకుడు యేసు క్రీస్తు అందరికి ప్రభువు అని దుప్పి నీటి కొరకు ఆశ పడినట్లు నా ప్రాణం నీటి కొరకు పడుతున్నదని బైబిల్ వాక్యం లో వ్రాయ బడి ఉందని,ఆ విధంగా ప్రతి ఒక్కరికి దాహం తీర్చడానికి చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన పాస్టర్ సుంకర యేసు బాబుకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. మొదటి రోజు వాహనదారులకు పాదచారులకు ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కల్వరి టెంపుల్ అసిస్టెంట్ పాస్టర్ యాకోబు, సంఘ పెద్దలు తోటపల్లి ఏసు, బందెల ముత్తయ్య, బండి,షద్రక్, యంగల చిన్న యేసు, నారపోగు ముకంటి, తోటపల్లి ముత్యాలు, మారపోగు మోహన్, యంగల యోబు , యూత్ అధ్యక్షులు మేము కిషోర్, కటికల శ్యామ్, బండి రాజేష్ , కొమెర వంశీ, మరపోగు గోపి యంగల హరీష్ , వంశీ,చెట్టిపోగు కమల్, యంగల అమోస్ ,తోటపల్లి కిరణ్ ,సన్నీ, యస్వంత్, సుంకర హాని, సుధీర్ ,శ్రావణ్ ,ప్రశాంత్ , శ్రీశాంత్, కావ్య, కీర్తన ,చిన్ను, ప్రవలిక ,నేరజ, రత్నశ్రీ , జాయ్ కల్వరి టెంపుల్ యూత్ సభ్యులు ,స్త్రీల సమాజము తదితరులు పాల్గొన్నారు.

# "నేను కన్వెర్షన్ దళితుడిని" స్పందన

# ధన్యవాదములు రాములు గారు!



రాములు గారు డి క్యాస్ట్ కావటం అనే విషయం పై మీ మద్దతు నాకు మరింత బలాన్ని చేకూర్చి, గమ్యం వైపు ఉత్సాహంగా ప్రయాణించేలా దోహదపడుతుంది.

సామాజిక మార్పు కోసం నా వంతు ప్రయత్నంగా నేను చేస్తున్న భావజాల పోరాటంలో, అవసరమైన సమయంలో గూడూరు సీతా మహాలక్ష్మీ గారు, మేళం భాగ్యారావు గారు, రాపోలు జగన్ గారు, కాటం నాగభూషణం, గోలి మధూ గారు, గారు, ఇప్పుడు మీరు, (జి. రాములు గారు) డి క్యాస్ట్ కావటం అనే నా నిర్ణయానికి మద్దతును ప్రకటించి, కుల నిర్మూలనా పోరాటాలు ఏక రూపంలో ఉండవని, అవి బహుముఖ రూపాల్లో ఉంటాయని, మనం ఏ రూపంలో ఆ పోరాటాలు ముందుకు వచ్చినా, ఎలాంటి తటపటాయింపులు లేకుండా వాటిని స్వాగతించాలని – బలపరచాలనే మీ విశాల దృక్పథానికి నా సామాజిక విప్లవాభి వందనాలు.

రెండు సంవత్సరాల క్రితం అభ్యుదయ వాదులు డి క్లాస్ కావటంతో పాటు డి క్యాస్ట్ కూడా కావాలి! అని మీరు ఇచ్చిన నినాదాన్ని, ప్రాథమిక స్థాయిలో ఇప్పుడు నేను ఆచరణలో పెట్టాను. మీ నినాదాన్ని ఉన్నత స్థాయిలో ఆచరించే అభ్యుదయ వాదులు ముందు ముందు బైటకు వస్తారని ఆశిస్తున్నాను.

నేను కన్వర్షన్ దళితుడిని అనే వ్యాసాన్ని ప్రజాకాంక్ష, జన నిర్ణయం, ప్రజా పాలన పత్రికల్లో ప్రచురణ జరిగింది. ఆ పత్రికల మిత్రులకు నా హృదయ పూర్వక ధన్యవాదములు ??.

సామాజిక మార్పును కోరుకునే అభ్యుదయ వాదులు, విప్లవ వాదులు చాలా మంది బహుశా తమకు తెలియకుండానే సాంప్రదాయ వాదుల లాగా ఆలోచిస్తూ, మనువాద సంప్రదాయ వాదులు తమకు ఏ ఆధిపత్య పీడక కులాన్ని నిర్దేశించి, అందులోనే కొనసాగమని చెప్పారో, వీళ్ల తమకు తెలియకుండానే మనువాదుల కుల చట్రంలో ఉండి పోతున్నారు. అలా ఉండి పోవటమే న్యాయంగా, ధర్మంగా, సామాజిక చైతన్యంగా భావిస్తున్నారు. అభ్యుదయ వాదులు మనువాదాన్ని ఎదిరించి పోరాడటమంటే – తమ తమ కులాల్లో భౌతికంగా, మానసికంగా ఉండిపోవటం కాదని – తాము పుట్టి పెరిగిన పీడక కులాన్ని వదిలి వేసి, కనీసం మానసికంగా నైనా దళితీకరణ (డి క్యాస్ట్) చెందాలని అర్థం చేసుకోలేక పోతున్నారు. దళితీకరణ చెందటంలో ఉండే విప్లవాత్మకమైన మానసిక సంఘర్షణకు సిద్ధం కాలేక పోతున్నారు. గొప్ప విషయం గొప్ప వాళ్ల ద్వారానే ముందుకు వస్తుందని భావించటం కూడా సంప్రదాయ వాదమే! – చాకలి ఐలమ్మ సాధారణ వ్యక్తే, అయినా చరిత్రను సృష్టించింది, దూబగుంట రోశమ్మ సాధారణ వ్యక్తే, అయినా చరిత్రను సృష్టించింది. ఇలా చాలా మంది సాధారణ వ్యక్తులు చరిత్రలో గొప్ప చర్యలకు ఆద్యులైనారు. నేను సాధారణ వ్యక్తినే, కానీ డి క్యాస్ట్ కావటం అనే నా ఆలోచన గొప్పది. నా ఆలోచనను నేను సమాజానికి బాగా అన్వయించ లేక పోవచ్చు, గొప్పగా పాట రాసిన వ్యక్తి గొప్పగా పాడలేక పోవచ్చు, ఆ పాటను వేరే వాళ్ళు చాలా గొప్పగా పాడవచ్చు – అలాగే గొప్ప ఆలోచనలను గొప్పగా అన్వయించే గొప్ప వాళ్లు సమాజంలో ఉంటారనే పూర్తి నమ్మకం నాకు ఉంది. రహదారుల కూడలి వద్ద బంగారపు రేకు మీద రాసిన అక్షరాలే దారి చూపుతాయని భావిస్తే అది భ్రమ మాత్రమే– ఇనుప రేకు మీద రాసిన అక్షరాలు కూడా మార్గాన్ని చక్కగా చూపుతాయిగొప్ప ఆలోచన ఆరంభంలో అనేక అగచాట్లకు– అవహేళనలక గురి కావచ్చు, అనుమానాలకు – అపార్థాలకు గురి కావచ్చు, దాన్ని అర్థం చేసుకో వలసిన వాళ్లు అర్థం చేసుకోలేక పోవచ్చు, ఆదరించక పోవచ్చు, వాళ్లు విమర్శించ వచ్చు, అది అనేక ఆటుపోటులకు– కష్ట నష్టాలకు గురి కావచ్చు, స్థబ్దతకు గురి కావచ్చు – ఎన్ని అవాంతరాలు – ప్రతికూల పరిస్థితులు ఎదురైనా అది నిజంగా గొప్ప ఆలోచనైతే తగు సమయంలో తన చారిత్రక పాత్రను తప్పక పోషించి విజయవంత మవుతుంది

**మీకు మరోసారి నా హృదయ పూర్వక ధన్యవాదములు**

**కృష్ణార్జునరావు.**

## మట్టల ఆదివారాన్ని ఘనంగా కొనియాడిన బనిగండ్లపాడు ఆర్సీఎం చర్చి వారు...



ఎర్రుపాలెం ఏప్రిల్ 10 ప్రజాపాలన ప్రతినిధి:ఆదివారం నాడు బనిగండ్లపాడు ఆర్సీఎం చర్చి నందు మట్టల ఆదివారాన్ని ఘనంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ అంథోని మాట్లాడుతూ ఆనాడు ఏసు ప్రభువు ని గాడిద మీద ఊరేగించారు అని, ఈ వారం పవిత్ర వారం గా ఉంటుందని ఆయన తెలిపారు. అనంతరం మట్ట లతో గ్రామ పురవీధులలో తిరుగుతూ పాటలతో, భక్తి శ్రద్ధలతో ఏసుప్రభు గీతాలు ఆలపించుచు మట్టల ఆదివారాన్ని కొనియాడారు.

## శ్రీరాముని కళ్యాణ మహోత్సవం



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 10 ప్రజాపాలన ప్రతినిధి.ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలో ఖానాపూర్ గ్రామం లో శ్రీరామనవమి సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు జరిగింది కల్యాణానికి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సీతారాముల ఆశీర్వాదం తీసుకొని స్వామివారి పట్టు వస్త్రాలను అలంకరించి శ్రీరామునికి కళ్యాణానికి తలంబ్రాలు పోసి సీతమ్మ రాముల వారి ఆశీర్వాదం తీసుకొని తీర్థప్రసాదాలు అందుకని ప్రజలకు ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కళ్యాణ్ నిర్వహించిన మడుపు శ్రీరమ్య వేణుగోపాలరావు దొంగని కల్పన శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ శివరాజ్ గౌడ, వైస్ చైర్మన్ జంగయ్య, మాజీ సర్పంచులు చంద్రయ్య సత్తయ్య నరసింహ, కౌన్సిలర్ పంది శంకరయ్య, పి యాదయ్య, జంగయ్య, మహేందర్, నరేందర్, రాములు, రాజు, రమేష్, లక్ష్మణ్, తిరుమల్, నాగార్జున, సోమయ్య,శంకరయ్య, కాకి సత్య కుమార్, సిద్ధం అనిల్, శ్రీరామ్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడే బోనకల్ మండలం లో పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ప్రారంభం






బోనకల్, ఏప్రిల్ 10 ప్రజా పాలన ప్రతినిధి:తెలంగాణ కాంగ్రెస్ శాసనసభాపక్ష నేత మల్లు భట్టి విక్రమార్క ప్రజా సమస్యల పరిష్కారం కొరకై చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర సోమవారం నుంచి తిరిగి ప్రారంభం అవుతున్నది. మండల కేంద్రంలోని సాయిబాబా గుడి నుంచి ప్రజా సమస్యలు తెలుసుకోవడం కోసం సీఎల్పీ నేత పాదయాత్రను సోమవారం మొదలు పెడుతారు. ఫిబ్రవరి 27న ముదిగొండ మండలం యడవల్లి నుంచి మొదలైన పాదయాత్ర మార్చి 5 వరకు కొనసాగింది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఉండటంతో మార్చి 6 నుంచి 24 వరకు పాదయాత్రకు బ్రేక్ పడింది. మార్చి 25న ముదిగొండ మండలం అమ్మపేట టెంపుల్ నుంచి తిరిగి ప్రారంభించారు. ఏఐసిసి అధినేత రాహుల్ గాంధీ తెలంగాణ ముఖ్య నాయకులతో ఈ నెల 4న సమావేశం నిర్వహించిన నేపథ్యంలో సమావేశానికి వెళ్ళడానికి భట్టి విక్రమార్క ఈ నెల 2న బోనకల్ మండల కేంద్రానికి చేరుకున్న పాదయాత్రకు విరామం ఇచ్చి ఢిల్లీకి వెళ్లారు. అధిష్టానం తో సమావేశం ముగియడంతో ఈ నెల 11 నుంచి పాదయాత్రను బోనకల్ సాయిబాబా మందిరం నుంచి యధావిధిగా కొనసాగిస్తున్నారు. దాదాపుగా 250 కిలోమీటర్లకు పైగా పాదయాత్ర నిర్వహించి సీఎల్పీ నేత విక్రమార్క ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ప్రజల నుంచి తెలుసుకున్న సమస్యలను గత అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ప్రజల గొంతుకగా అసెంబ్లీలో గళం వినిపించారు. అసెంబ్లీ దృష్టికి తీసుకువెళ్లిన పలు సమస్యలను ప్రభుత్వం పరిష్కరించింది. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు మూడు లక్షల రూపాయలు మంజూరు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు తిరిగి విధుల్లోకి తీసుకోవడం, ఉద్యోగులకు పే స్కేల్ అమలు చేయడం, కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ, 80 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ వేస్తానన్న ప్రకటన, కల్లుగీత కార్మికులకు వాహనాలు పంపిణీ చేస్తామని, గీత కార్మిక సొసైటీలకు తాటి ఈత వనాల పెంపకంలో కోసం స్థలం కేటాయింపు పై ప్రభుత్వం ప్రకటన చేసే విధంగా పీపుల్స్ మార్చ్ పాదయాత్ర దోహదపడిందని, పాదయాత్ర 17వ రోజులో భాగంగా సోమవారం బోనకల్ మండల కేంద్రంలోని సాయిబాబా మందిరం నుంచి బోనకల్ రైల్వే బ్రిడ్జి మీదుగా రావినూతల, గార్లపాడు, రామాపురం గ్రామాల్లో (సుమారుగా 12 కిలోమీటర్లు) పాదయాత్ర కొనసాగుతుందని తెలియజేశారు. కావున బోనకల్ మండలం లోని కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని పీపుల్స్ మార్చ్ పాదయాత్రను జయప్రదం చేయాలని తెలియజేసినారు.

## బొక్క రమేష్ బాబు దశదిన కర్మ కు హాజరైన డాక్టర్ కోటా రాంబాబు...



ఎర్రుపాలెం ఏప్రిల్ 10 ప్రజాపాలన ప్రతినిధి: మండలం లోని చోప్పకట్లపాలెం గ్రామంలో ఇటీవలే అనారోగ్యంతో మరణించిన బోక్కా రమేష్ బాబు దశ దిన కర్మకు హాజరై ఆయన చిత్ర పటానికి నివాళులు అర్పించి ఆయన కుటుంబానికి సానుభూతి తెలియజేసిన టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు డా కోట రాంబాబు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీరాముని కళ్యాణ మహోత్సవం



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 10 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం నియోజవర్గం మంచాల మండలం పరిధిలో నోముల గ్రామం లో శ్రీరామ నవమి సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు జరిగింది కల్యాణానికి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సీతారాముల ఆశీర్వాదం తీసుకొని స్వామివారి పట్టు వస్త్రాలను అలంకరించి శ్రీరామునికి కళ్యాణానికి తలంబ్రాలు పోసి సీతమ్మ రాముల వారి ఆశీర్వాదం తీసుకొని తీర్థప్రసాదాలు అందుకని ప్రజలకు ఆనందాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కళ్యాణ్ నిర్వహించిన ముత్యాల హరికిషన్ కుటుంబ సభ్యులు కలిసి గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజల సమక్షంలో సీతారాముల కల్యాణ మహోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# అంబటి రాంబాబు నేడు మంత్రిగా ప్రమాణ స్వీకారం..!



సత్తెనపల్లి:ప్రజాపాలన : శాసనసభ అయినా, పాత్రికేయులు సమావేశమైనా, భహిరంగ వేదికైనా సరే..ఆయన మాట్లాడటం మొదలెడితే... లిఅనర్గళ వాక్ క్షివణే.లి వినసొంపైన, గాంభీర్యమైన స్వరంతో చురకలు, చెణుకులు, సామెతలు, సమగ్ర సమాచరంతో విమర్శల వర్షం కురిపించి ప్రతిపక్షాల గుండెల్లో వణుకుపుట్టించే లిమాటల మాంత్రికుడు... సత్తెనపల్లి శాసనసభ్యులు అంబటి రాంబాబులి . కొణిజేటి రోశయ్య తర్వాత వాక్ చాతుర్యం గల ఈ తరం నేతలలో అంబటి అగ్రగణ్యుడు.సమర్ధత, అనుభవం, అనేక సమీకరణతో ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి ఎన్నికల టీంతో అంబటికి అమాత్యునిగా అవకాశం కల్పించారు. పల్నాడు జిల్లాలో సత్తెనపల్లి నుండి తొలి మంత్రిగా..“ లిఅంబటి రాంబాబు అనే నేను”..లి అంటూ నేడు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. నియోజకవర్గ చరిత్రలో నిలిచిపోయేలా ,అమాత్యునిగా అంబటి మరో ప్రస్థానం మొదలుకానుంది.

**జగన్ అంబులపొదిలో అస్త్ర**

అంబటి దివంగత నేత వైయస్ రాజశేఖరరెడ్డితో అత్యంత సాన్నిహిత్యం,ఆ కుటుంబంతో అవినావబావసంబంధం కలిగిన వ్యక్తి. ఆయన మరణానంతరం యువనేత జగన్ వెన్నంటి అడుగులు వేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి పెట్టని కోటలా, ప్రతిపక్షాలకు జ‘గన్’ వదిలిన తూటాలా ధీటుగా నిలిచారు. పార్టీ ఆదేశాలకు కట్టుబడే తత్వం, జగన్ అంబుల పొదిలో అస్త్రంగా ,అధికారప్రతినిధిగా చిత్తశుద్ధితో వ్యవహరించడంతో అమాత్యపదవి వరించింది. అంబటి రాంబాబు చిరకాల కోరిక నెరవేరనుంది.

సమర్ధత, అనుభవం, అనేక సమీకరణతో ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి ఎన్నికల టీంతో అంబటికి అమాత్యునిగా అవకాశం కల్పించారు. పల్నాడు జిల్లాలో సత్తెనపల్లి నుండి తొలి మంత్రిగా..“అంబటి రాంబాబు అనే నేను”.. అంటూ నేడు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. నియోజకవర్గ చరిత్రలో నిలిచిపోయేలా ,అమాత్యునిగా అంబటి మరో ప్రస్థానం ఆశక్తికరం కానుంది

**రాజకీయ ప్రస్థానం**

గుంటూరు జిల్లా రేపల్లెలో జన్మించిన అంబటి రాంబాబు విశాఖపట్నంలో లా పూర్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చి 1988లో జిల్లా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ కన్వీనర్, 1994లో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా, పనిచేసి 1989లో రేపల్లె నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.1994 ,1999లో జరిగిన ఎన్నికల్లో ఓటమి పాలయ్యాడు. ఆయన వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణాంతరం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరి పార్టీ అధికార ప్రతినిధిగా పని చేశాడు. జగన్ ఆదేశాల మేరకు సత్తెనపల్లికి వచ్చి 2014లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి టీడీపీ అభ్యర్థి కోడెల శివప్రసాదరావు చేతిలో 924 స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయాడు.అపజయం చవిచూసినా నియోజకవర్గాన్ని వదలిపెట్టకుండా అనేక వినూత్న కార్యక్రమాలు నిర్వహించారు. 2019లో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి టీడీపీ అభ్యర్థి కోడెల శివప్రసాదరావు పై 20,876 ఓట్ల మెజారిటీతో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఇక్కడ జరిగే ముగ్గుల పోటీలకు రాష్ట్రస్థాయిలో చర్చనియాంశంగా మారింది. కక్ష్యపూరిత రాజకీయాలకు స్వస్తి పలికి ప్రతిపక్షనేతలుసైతం ప్రశంసించే రీతిలో పాలన సాగిస్తున్నారు.

**సత్తెనపల్లి నుండి తొలి మంత్రివర్యునిగా..**

పల్నాడుకు ముఖద్వారంగా చెప్పుకునే సత్తెనపల్లి ఓటర్లు వినూత్న పంథాకలిగిన వారు. చైతన్యపూరిత రాజకీయాలు ఇక్కడి సొంతం. శాసనసభ స్పీకర్గా కోడెల శివప్రసాదరావు బాధ్యతలు నిర్వహించినా, తొలి మంత్రిగా అంబటి రాంబాబు చరిత్రలో నిలిచిపోనున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పడిన యువనేత జగన్ ప్రభుత్వంతో మలి విడతలో అంబటి కీలకం కానున్నారు. 11వ తేదీన తాత్కాలిక శాసనసభా ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన వేదికై మంత్రుల ప్రమాణస్వీకార కార్యక్రమం జరగనుంది. అంబటికి మంత్రి పదవి వరించడంతో నియోజకవర్గ నాయకులు, ప్రజా ప్రతినిధులు ఆనందోత్సవాలు జరుపుకుంటున్నారు.వెనకుబడిన పల్నాటి ప్రాంత సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి అంబటి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాల్సిన ఆవశ్యకతపై ప్రజలు ఎదురుచూస్తున్నారు.



# టాలీవుడ్ లో బ్రహ్మాస్త్రం..భగ భగ మండుతోంది!

రాక్ స్టార్ రణబీర్ కపూర్-అలియాభట్ జంటగా ఆయాన్ ముఖర్జీ దర్శకత్వంలో బ్రహ్మాస్త్ర భారీ అంచనాల మధ్య తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇందులో బాలీవుడ్ లెజెండరీ నటుడు అమితాబచ్చన్ తో పాటు.. టాలీవుడ్ కింగ్ నాగార్జున ఓ కీలక పాత్రలో నటిన్నారు. ఇంకా మరెంతో మంది స్టార్లు నటిస్తున్నారు. పాన్ ఇండియా కేటగిరీలో చిత్రం రిలీజ్ అవుతుంది. హిందీతో పాటు తెలుగు..తమిళ్..మలయాళం..కన్నడ భాషల్లో రిలీజ్ అవుతుంది.బ్రహ్మాస్త్ర మొదటి భాగం తెలుగులో బ్రహ్మాస్త్రం శివం మొదటి భాగంగా ప్రేక్షకుల ముందుకు వస్తుంది. కాగా నేడు శ్రీరామ నవమి సందర్భంగా బ్రహ్మాస్త్రం తెలుగు పోస్టర్ ని లాంచ్ చేసారు. భగభగమండుతోన్న సూర్య గోళం నడుమ రణబీర్ కపూర్-అలియాభట్ మధ్య రొమాన్స్




ఆసక్తికరం. పోస్టర్ లో హీరో..హీరోయిన్ ఇద్దరికి భారీ గాయాలైనట్లు తెలుస్తోంది. మరి శివంలో వీరిద్దరి పోరాటం ప్రేమ కోసమా? లేదా? అంతకు మించి ఇంకేమైనా? ఉందా? అన్నది తెలియాలి. భారీ యాక్షన్ ఎంటర్ టైనర్ గా తెరకెక్కుతోన్న సినిమాపై భారీ అంచనాలే ఉన్నాయి. తాజాగా కొత్త పోస్టర్ తో అంచనాలు రెట్టింపు అవ్వడం ఖాయం. తెలుగులో ఈ చిత్రానికి దర్శక దిగ్గజం రాజమౌళి సమర్పకుడిగా వ్యవహరించడం విశేషం. దీంతో సినిమాకి తెలుగు నుంచి పెద్ద ఎత్తున ప్రమోషన్ లభిస్తుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇటీవలే ఆర్ ఆర్ ఆర్ తో మరో 1000 కోట్ల సినిమాని ప్రేక్షకులకు అందించారు. ఈ సినిమా సక్సెస్ తో రాజమౌళి ఇమేజ్ మరింత రెట్టింపు అయింది.ఇప్పుడా క్రేజ్ బ్రహ్మాస్త్ర కి పనికొస్తుంది. జక్కన్న ఎంట్రీతోనే సినిమాకి బోలెడంత ప్రచారం వస్తుందని చెప్పొచ్చు. అన్ని పనులు పూర్తిచేసి థియేటర్లో సెప్టెంబర్ 9న ఇదే ఏడాది భారీ ఎత్తున రిలీజ్ చేస్తున్నారు. ఫాక్స్ స్టార్ స్టూడియోస్-ధర్మ ప్రొడక్షన్స్- ప్రైమ్ ఫోకస్.. స్టార్ లైట్ పిక్చర్స్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నాయి.ఇందులో మౌనీ రాయ్ మరో కీలక పాత్రలో కనిపించనున్నారు. అలాగే చిత్ర దర్శకుడు ప్రమోషనల్ సాంగ్ గా కెసారియా అనే గ్లింప్ సాంగ్ ని రిలీజ్ చేసి నెట్టింట షేర్ చేసారు. మెలోడీ శ్రోతల్ని ఆకట్టుకుంటుంది. మరి ఫుల్ బీట్ సాంగ్ ఎలా ఉంటుంది? అన్నది చూడాలి.

# పవన్ హరి హర పోస్టర్..ఫ్యాన్స్ కి కేక!




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా క్రిష్ దర్శకత్వంలో సోషియా ఫాంటసీ హరిహర వీరమల్లు చిత్రం తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇందులో పవన్ కి జోడీగా నిధి అగర్వాలో ఓ హీరోయిన్ గా నటిస్తోంది. మరో హీరోయిన్ గా బాలీవుడ్ నటి జాక్వెలిన్ పెర్నాండేజ్ ని తీసుకున్నారు. కానీ ఆమె ఓ మనీస్కామ్ లో ఆరోపణలు ఎదు ర్కోవడంతో తప్పించారు. ఇప్పుడా స్థానాని వేరే హీరోయిన్ తో భర్తీ చేయాలని చూస్తున్నారు. ఇటీవలే సినిమా షూటింగ్ కూడా తిరిగి ప్రారంభమైంది.భారీ యాక్షన్ షెడ్యూల్ కి యూనిట్ రెడీ అవుతోంది. దీనిలో భాగంగా భారీ సెట్లు నిర్మించినట్లు సమాచారం. కాగా నేడు శ్రీరామ నవమి సందర్భంగా మేకర్స్ పవన్ కళ్యాణ్ కొత్త పోస్టర్ ని రిలీజ్ చేసారు. పోస్టర్ ఆద్యంతం ఆకట్టుకుంటుంది. పోస్టర్ లో పవన్ లో పవర్ ఫుల్ యాక్షన్ మోడ్ హైలైట్ అవుతుంది. గ్రీన్ కలర్ దుస్తులపై మెడలో సాలువా ధరించి చేతిలోఈటు పట్టుకుని గంభీరమైన చూపు తో శతువు వైపు గురిపెట్టినట్లు కనిపిస్తుంది.హీరోయిక్ లుక్ లో క్రిష్ పవన్ ని అదిరిపోయే లుక్ లో దించాడని చెప్పొచ్చు. మునుపెన్నడు చూడని సరికొత్త పవన్ ని పోస్టర్ లో ఆవిష్కరించినట్లు కనిపిస్తుంది. ఈ పోస్టర్ తో పవన్ ఫ్యాన్స్ లో పునకాలు ఖాయం. పోస్టర్ ఈ రేంజ్లో వదిలారంటే టీజర్..ట్రైలర్ తో పవన్ సునామీ మామూలుగా ఉండదు. చారిత్రాత్మక నేపథ్యంతో హరి హర వీరమల్లు తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే.మెగా సూర్య ప్రొడక్షన్స్ పై ఏ.ఎం రత్నం సమర్పణలో భారీ బడ్జెట్ తో నిర్మాణం జరుగుతుంది. పవన్ కెరీర్ లోనే ఇదే తొలి భారీ బడ్జెట్ చిత్రం కావడం విశేషం. ఈ చిత్రానికి ఎం.ఎం కీరణవాణీ సంగీతం అందిస్తున్నారు. అన్ని పనులు పూర్తిచేసి ఇదే ఏడాది చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని సన్నాహాలు చేస్తున్నారు.

# మహేష్ని గర్వపడేలా చేసిన సితార!

సూపర్ స్టార్ మహేష్-నమ్రతల గారాల పట్టి సితార అలియాస్ సీతాపాప మేకప్ వేసుకోవడనికి ముందే నవరసాలు పండించేస్తుంది. తల్లిదండ్రుల వారతసత్వాన్ని పుణికి పుచ్చుకుని ఇప్పటికే బెస్ట్ డాన్సర్ అనిపించుకుంది. వెస్టన్ మోడ్రన్ డాన్సర్ గా నెట్టింట ఫేమస్ అయింది. మహేష్ సినిమా పాత హుక్ స్టెప్ప్ ల్ని దించడంలో దిట్ట అని నిరూపించింది.అప్పుడప్పుడు మైక్ పట్టి పాటలు పాడేస్తుంది. కెమెరా ముందు తనదైన పెర్ఫార్మెన్స్ తో ఆకట్టుకునే ప్రయత్నం చేస్తుంది. ఇలా చిన్న వయసులోనే సితార అన్నింటా బెస్ట్ అనిపించుకునే ప్రతీ ప్రయత్నం ప్రశంసించ దగ్గదే. తాజాగా శ్రీరామా నవమి సందర్భంగా సితార ఏకంగా



కూచిపూడి నృత్యంతోనే ఆకట్టుకుంది. ఆ నృత్యం చూసిన తండ్రి మహేష్ ఫిదా అయిపోయారు. ట్విటర్ వేదికగా వరుసగా ట్వీట్లు మీద ట్వీట్లు చేసి మరింత హైప్ తీసుకొచ్చారు.సితార తొలి కూచిపూడి నృత్య పఠనం. శుభప్రదమైన శ్రీరామనవమి రోజున ప్రదర్శించడం సంతోషంగా ఉంది. ఈ శ్లోకం శ్రీరాముని గొప్పతనాన్ని తెలియజేస్తుంది. నా సీతూ పాపా క్రాఫ్ట్ పట్ల నీకున్న అంకితభావం నాకు విస్మయం కలిగిస్తోంది. మీరు నన్ను మరింత గర్వించేలా చేసారు. నీకు అపారమైన గౌరవం.ప్రేమ లభించాలని కోరుకుంటున్నాను. ఈ అందమైన నృత్యాన్ని సీతారాకు నేర్పించినందుకు అరుణ భిక్షు గారు.. మహతీ భిక్షు గారికి ధన్యవాదాలు. మీ అందరికీ శ్రీ రామ నవమి శుభాకాంక్షలు. మీ రోజు ప్రకాశవంతంగా.. ప్రేమ.. కాంతితో నిండి ఉండాలని కోరుకుంటున్నాను అంటూ మహేష్ ట్వీట్ చేసారు.సితార సంప్రదాయ దుస్తుల్లో మెరిసిపోతుంది. సితార పరికిణి దుస్తుల్లో తెలుగుదనాన్ని ఉట్టి పడేలా చేసింది. సితాపాప ఆహార్యం చక్కగా ఉంది. ఆ దుస్తుల్లో కూచిపూడి నాట్యం చేస్తుంటే ఎంతో మనోహనంగా కనిపిస్తుంది. కళ్లతో హావభావాలు అద్భుతంగా పలికించింది. సీతా పాప కూచిపూడి డాన్స్ కి ఎవరైనా ఫిదా అవ్వాల్సిందే. ప్రస్తుతం ఈ వీడియో నెటంట్ వైరల్ గా మారింది. అభిమానులు సీతా పాప డాన్స్ చూసి మురిసిపోతున్నారు. కొన్ని నెలలుగా సీత పాప వీడియోలు నెట్టింట వైరల్ గా మారుతోన్న సంగతి తెలిసిందే.

# బాస్ లేడీ బెబో బరిలో దిగితే బంతాటే!

బెబో కరీనా బరిలో దిగితే బంతాటే!.. ఇందులో ఎలాంటి డౌట్స్ లేవ్! తనదైన యూనిక్ స్టైల్ తో బాలీవుడ్ ని షేక్ చేసిన ఈ బ్యూటీ పెళ్లి అయ్యాక ఇద్దరు పిల్లల మమ్మీ అయ్యాక కాస్తయినా స్పీడ్ తగ్గుతుందని భావించిన వారికి షాకిస్తూ బెబో ఇప్పటికీ అదే స్పీడ్ ని కొనసాగిస్తోంది.తాజాగా కరీనా కపూర్ ఖాన్ నలుపు రంగు డిజైనర్ వేర్ లో దర్శనమిచ్చిన తీరు ప్రముఖంగా చర్చకు వచ్చింది. బాస్ లేడీ వైబ్స్ అంటూ కుర్రకారు పొగిడేస్తున్నారు ఈ లుక్ చూశాక. కరీనా కపూర్ ఖాన్ బాలీవుడ్ లో ప్రముఖ నటీమణులలో ఒకరిగా రెండున్నర దశాబ్దాలుగా కొనసాగుతున్నారు. తనదైన అద్భుతమైన నటనా నైపుణ్యం .. ఫ్యాషన్ సెన్స్ తో ఫ్యాన్స్ ని అలరిస్తున్నారు.నిరంతరం తనవైన స్టైల్ స్టేట్ మెంట్ తో ఫ్యాషన్ ప్రపంచాన్ని ఆకట్టుకునే ఎలాంటి అవకాశాన్ని కరీనా ఎప్పుడూ వదులుకోలేదు. కరీనా సోషల్



మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటారు. తరచుగా తన అందమైన ఫోటోలు వీడియోలతో అభిమానులకు టచ్ లో ఉంటారు. తనలోని ఔత్సాహిక లక్షణం అభిమానులను విస్మయానికి గురి చేస్తుంటుంది కూడా. మరోసారి ఇప్పుడు బెబో హెడ్ లైన్స్ లోకి వచ్చింది. తాజాగా కొన్ని అద్భుతమైన ఫోటోలను కరీనా షేర్ చేయగా వైరల్ గా మారాయి. ఈ ఫోటోల్లో పూర్తిగా బ్లాక్ అండ్ బ్లాక్ లుక్ లో ఆకట్టుకుంది.కరీనా పూర్తిగా నలుపు రంగు దుస్తులను ధరించి కనిపించింది. ఆమె బ్లాక్ ప్యాంటుతో స్టైలిష్ బ్లాక్ టాప్ ని ధరించింది. బంగారు చెవిపోగులు నల్లని ఎత్తుమడమలు స్పెషల్ కాంబినేషన్ సూపర్బ్ అన్న ప్రశంసలు కురుస్తున్నాయి. నిజానికి ఈ లుక్ బాస్ లేడీ వైబ్స్ ను వెదజల్లుతోంది. యునైటెడ్ నేషన్స్ యంగ్ ఛేంజ్ మేకర్స్ కాన్ క్లేవ్ కోసం ప్రిపేర్డ్ గా ఉన్న కరీనా ఈ బ్లాక్ లుక్ ని ఎంచుకుంది. ఈ లుక్ కి వెంటనే ప్రశంసలు దక్కాయి. ప్రముఖుల్లో సోనమ్ కపూర్ అహుజా- కరిష్మా కపూర్- నేహా ధూపియా వంటి వారు హార్ట్ ఈమోజీలను షేర్ చేశారు. ఏక్తా కపూర్ అయితే ఈ మంచి సన్నని యమ్మాయి సూపర్బ్ అంటూ కితాబిచ్చేసింది.కెరీర్ మ్యాటర్ కి వస్తే.. కరీనా కపూర్ ఖాన్ తదుపరి అమీర్ ఖాన్ నటించిన లాల్ సింగ్ చద్దాలో కనిపించనుంది. అద్వైత్ చందన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం హాలీవుడ్ క్లాసిక్ ఫారెస్ట్ గంప్ కి అధికారిక బాలీవుడ్ రీమేక్. అంతేకాకుండా.. ఆమె సుజోయ్ ఘోష్ తదుపరి చిత్రంతో త్వరలో తన అరంగేట్రం చేయనుంది. ఇందులో జైదీప్ అహ్లావత్ - విజయ్ వర్మ కూడా నటించనున్నారు.

# ఇంట్రెస్టింగ్ టైటిల్ తో అల్లరి నరేష్ సరికొత్త ప్రాజెక్ట్.!

టాలీవుడ్ లో కామెడీ సినిమాల ట్రాక్ కి అంటూ తనకి ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరో అల్లరి నరేష్ కోసం అందరికీ తెలిసిందే. అయితే తన కెరీర్ లో నటుడుగా తనకంటూ మరింత మంచి గుర్తింపు తెచ్చుకోవాలని పలు ప్రయోగాలు కూడా చేసాడు.మరి అలా లాస్ట్ టైం తాను ఎంతో కష్టపడి చేసిన హార్డ్ హిట్టింగ్ సినిమా "నాంది". తన కెరీర్ బెస్ట్ వర్క్ గా నిలిచిన ఈ సినిమా తర్వాత తాను మరిన్ని ఆసక్తికర సినిమాలతో వస్తానని ప్రామిస్ చేసి ఇప్పుడు ఈ రామ నవమి సందర్భంగా కొత్త సినిమాని ఇంట్రెస్టింగ్ టైటిల్ తో అనౌన్స్ చేశారు.ఆ సినిమానే "ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం". దర్శకుడు ఏ ఆర్ మోహన్ దర్శకత్వంలో కయల్ ఆనంది హీరోయిన్ గా ఈ సినిమాలో నటిస్తుంది.





ఆర్గనైజింగ్ కమిటీ

| | | |
|---|---|---|
| చీఫ్ ప్యాట్రన్స్ | : డా.జె.బి రాజు బహుజన, MD అంబేడ్కర్ టీ.వీ | 93947 01059 |
| | శ్రీ కోలా జనార్ధన్ బహుజన, PARS తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ | 90000 81150 |
| | డాక్టర్ గూడూరు సీతామహాలక్ష్మి బహుజన, CWC మెంబర్, PARS ఏపీ స్టేట్ ఇంచార్జ్ | 80088 40506 |
| | డాక్టర్ ఆరేపల్లి రాజేందర్ బహుజన (అంబేడ్కర్ టీవీ డైరెక్టర్, కో-ఆర్డినేటర్, PARS CWC మెంబర్) | 94409 18371 |
| | డా.కటికల శివభాగ్యారావు బహుజన్, IRS-vrs ఫౌండర్ & చైర్మన్, స్నేహా గ్రూప్ | 88860 11111 |
| ప్యాట్రన్స్ | : ప్రొఫెసర్ డాక్టర్ ఎన్.వెంకటేశ్వర్లు, ప్రొఫెసర్ (OU) రిటైర్డ్ ప్రిన్సిపాల్,అంబేడ్కర్ టీవీ డైరెక్టర్ | 98490 31420 |
| ప్రోగ్రాం చైర్మన్ | : ప్రొ .ఆర్.శ్యాంసుందర్ ,(OU)రిటైర్డ్ ప్రిన్సిపాల్ డీన్ | 98490 31420 |
| ప్రోగ్రాం కో చైర్మన్ | : ఎన్.కోటేశ్వర్‌రావు, అంబేడ్కర్ టీవీ డైరెక్టర్ రిటైర్డ్ DGM,BSNL | 94400 53858 |
| కమిటి మెంబర్స్ | :- | |

| | |
|---|---|
| 1. ప్రొఫెసర్ R.చంద్రునాయక్ ,(OU ) | 97046 29649 |
| 2. ప్రొఫెసర్ చక్రపాణి, గాంధీ హాస్పిటల్ | 98480 47339 |
| 3. శ్రీ భగవన్ ప్రసాద్, సూపరిండెంటెంట్ ఇంజనీర్ రిటైర్డ్ | 97040 51749 |
| 4. ప్రొఫెసర్ వెంకటేశ్వరరెడ్డి , JNTU | 94400 95503 |
| 5. ప్రొఫెసర్ సైదానాయక్, JNTU | 96185 28040 |
| 6. డాక్టర్ పట్ట వెంకటేశ్వర్లు , లెక్చరర్, డిగ్రీ కాలేజ్ | 99596 49097 |
| 7. శ్రీ గంగయ్య, ONGC సూపరిండెంటెంట్ రిటైర్డ్ | 83093 79337 |
| 8. శ్రీ రామక్రిష్ణ, మ్యాక్స్ ప్రెసిడెంట్ | 74163 58036 |
| 9. శ్రీ కుసుమ భోగరాజు, అంబేడ్కర్ టీవీ డైరెక్టర్,CWC మెంబర్ | 93473 50692 |
| 10. శ్రీ కెన్నిబాబు, అంబేడ్కర్ టీవీ డైరెక్టర్,CWC మెంబర్ | 94908 04553 |
| 11. శ్రీ భీమారావు, హైకోర్టు అడ్వకేట్ | 76600 27678 |
| 12. ప్రొఫెసర్ DM రవిప్రసాద్, CWC మెంబర్ | 83280 17720 |
| 13. పద్మాశర్మ, CWC మెంబర్ | 88866 56884 |
| 14. D.వాణీ , CWC మెంబర్ | 80190 33885 |
| 15. వశపాక నర్సింహా , (తెలంగాణ స్టేట్ కమిటీ మెంబర్) | 86880 98999 |
| 16. శ్రీ ప్రకాశ్, PARS CWC మెంబర్ | 97000 09798 |
| 17. డాక్టర్ .O.నాగేశ్వర్ రావు | 98490 14562 |
| 18. పసుల రాంమూర్తి , PARS (తెలంగాణ స్టేట్ కమిటీ మెంబర్,జెనరల్ సెక్రెటరీ) | 70750 27588 |

పూలే-అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (NGO)
ఆధ్వర్యంలో
స్నేహా ,అంబేడ్కర్ టీవీ మరియు ప్రజాపాలన మీడియా సహకారంతో
నిర్వహిస్తున్న వినూత్న ప్రోగ్రాం




బహుజన రిఫార్మర్స్ చరిత్ర తెలుసుకో - లక్షరూపాయలు గెలుచుకో



Venue:-
4th Floor,
Samrat Complex
Opp: AG Office
Saifabad,
Lakdikapool Hyderabad.

ప్రారంబోత్సవం:-
పూలే - అంబేడ్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా
ఏప్రిల్ 11 నుండి ఏప్రిల్ 14 వరకు



పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినూత్న ప్రోగ్రాం

మీలో ఎవరు లెజెండ్ బహుజన్ — ప్రశ్న మాది – లక్ష మీది

1.బహుజన సంఘసంస్కర్తలు, సామాజిక తత్వవేత్తలు సమసమాజ స్థాపనకై అహర్నిశలు కృషి చేసిన మహానుభావుల చరిత్రలను పాఠ్యపుస్తకాలనుంచి తీసివేసి వారి చరిత్రను మరుగున పెడుతున్న సందర్భంలో వారి చరిత్ర ప్రపంచానికి తెలియపర్చడం.
2.నవతరానికి వారి చరిత్ర స్ఫూర్తిదాయకం కావాలని మరియు రాజకీయంగా మరియు భావితరాలకు స్ఫూర్తిదాతలుగా ఎదగడానికి
3.నిజాలు తెలియపరచి అబద్దాలకు అడ్డుకట్ట వేయడానికి

FROM 11-04-2022 to 14-04-2022 Programme Schedule

11-04-2022: 10.30 to 11.30 AM Cultural Programme
11.30 to 12.00 PM About Inaugural Session
12.00 to 2.00 PM TV Show Entertainments (4 Legendary Members )
2.00 to 3.00 PM Lunch
3.00 to 5.00 PM Show Interview (4 Legendary Members )

12-04-2022: 10.30 to 11.30 AM Cultural Programme
11.30 to 12.30 PM
Discussion on Bahujana Wadam (1&2)
1. ఈ దేశ అభివృద్ధికి బహుజనవాదం అవసరమా? లేదా?
2. 75 సంవత్సరాలు స్వతంత్ర భారత దేశంలో బహుజనులు అభివృద్ధి చెందలేదు అంటే కారణం నాయకులా? బహుజనులా?
12.30 to 2.00PM TV Show Interview (2 Legendary Members )
2.00 to 3.00 PM Lunch
3.00 to 5.00 PM TV Show Interviews (4 Legendary Members )

13-04-2022: 10.30 to 11.30 AM Cultural Programme
11.30 to 1.30 PM (4 Legendary Members )
TV Show Interviews
1.30 to 2.30 PM Lunch
2.30 to 5.00 PM TV Show Interviews (5 Legendary Members )

14-4-2022: 10.30 to 11.30 AM Cultural Programme
11.30 to 1.30 PM Discussion on(2)
1.ఎంతో మంది మేధావులు ఉన్న భారతదేశంలో డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్‌నే రాజ్యాంగ రచన కమిటీ చైర్మన్‌గా ఎందుకు ఎన్నుకున్నారు?
1.30 to 2.30 PM Lunch
2.30 to 4.30 PM Discussion on(2)
2.రాజ్యాంగ రచన కమిటీలో 7 సభ్యుల ఉన్నప్పటికీ అంబేడ్కర్ ఒక్కరికే ఎందుకు గుర్తింపు వచ్చింది.
4.30 to 5.30 Pm Discussion on (3)
వైస్రాయి కమిటీ సభ్యుడిగా డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ చేసిన సంస్కరణలు ఏమిటీ?


Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #5+-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com